


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: మానవ ప్రయత్నము – దైవ నిర్ణయం

సంపుటి: 03 సంచిక : 01

15-Aug-2019


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను , సాంగత్య స్మృతులను , సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | http://saimastersevatrust.org/Speeches/Aradana24th2007.wav<br>సార్ అనంత కరుణామయుడో అని చెపుతూ అలంటి కృపను పొందిన వారు ఏమి చెయ్యాలో చెపుతున్నారు. సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవ సాధించు అని చెప్పినవి యదార్ధ సంఘటనలతో మనస్సుకు హత్తుకునేతట్లు చెపుతున్నారు. |
|---|---|

ఏతాంత్వంత గతం పాపం జనానాం పుణ్య కర్మణాం - తే ద్వంద్వ మోహ నిర్ముక్తాః భజంతే మాం దృఢవ్రతాః!!

**ప్రారబ్ధము(పూర్వ కర్మ)– ప్రయత్నము – దైవ నిర్ణయము –గురు అనుగ్రహం గూర్చి శ్రీ మాస్టారు – సార్ వివిధ చోట్ల (మాస్టారిబోధామృతం / అవధూతలీల మొ వాటిలో ) చెప్పిన వ్యాఖ్యలను సమన్వయం చేసి చదువు కొనే ప్రయత్నం చేద్దామా?**

ప్రారబ్ధం– అది ఖర్చు అయ్యే మార్గం గూర్చిశ్రీమాస్టారి వ్యాఖ్య :


ప్రారబ్ధం - మానవ ప్రయత్నంగూర్చి మాస్టరుగారి బోధ

ప్రక్క గ్రామమునుండి ఒక రెడ్డిగారు వచ్చి తమ అంతులేని కష్టాలు, చెడ్డరోజులనుగూర్చి మాస్టరుగారితో చెప్పుకున్నారు. అంతావిని మాస్టరు గారన్నారు : ''మన ప్రారబ్ధము natural course ప్రకారం slowగా అనుభవించడమా లేక ఎక్కువశ్రమ శరీరానికి ప్రయత్నపూర్వకంగా తెచ్చిపెట్టు కొని అనుభవిస్తూ, త్వరగా మన ప్రారబ్ధానుభవమును పూర్తిచేసుకోవడమా అనేది మనచేతిలో వుంటుంది. ఒక బండపై నడువగా నడువగా చాలాకాలానికి నున్నగా వస్తుందాబండ. అట్లాగాక ఆ బండపై మిషన్‌వేసి పాలిష్‌చేస్తే వెంటనే నునుపు వస్తుంది. అలాగే సుఖం, శాంతి, మంచిరోజులనేవిగూడా! ఏలినాటిశని పట్టినవానికి నేలమీద పడుకోవడం, ఇష్టమైన కూర వదలడం, వేకువజామున చన్నీటి స్నానంచేసి దేవాలయాలకు వెళ్ళి ప్రదక్షిణాలు చేయడంవంటి సాధనలతోటి నియమంగా సద్గ్రంథ పారాయణ; నామస్మరణ, పూజ వగైరా ఎంత తీవ్రంగా చేస్తుంటే అంత త్వరగా ప్రారబ్ధం ఖర్చయిపోయి మంచిరోజులు వస్తాయి. గనుక వెంటనే మీశక్తి కొద్దీ సాధన ప్రారంభిస్తే త్వరలోనే సాయి కృపచూపి మంచిచేస్తారు. ప్రయత్నించండి'' అని సలహా యిచ్చారు.

ఇందులో చన్నీటి స్నానాలు, ఉపవాసాలు, నామస్మరణ, పూజ, ఇష్టమైనపదార్థాలు వదలడం వంటి సాధనల ప్రాశస్త్యం వివరించారన్న మాట.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మనం క్రియలో చేయవలసినది పైన వివరించగా,(కష్టాలు–ప్రారబ్ధ ఖర్మ పట్ల) మన భావం ఎలా ఉండాలో శ్రీమాస్టారి మాటల్లో:


''భక్తులకే కష్టాలు వస్తుంటాయి ఎందుకు సార్?'' అన్న విద్యార్థితో, ''భక్తులు కానివారికి కష్టాలు రావటంలేదా ఏమి?' భక్తులైనవారికి వారివారి ప్రారబ్ధానుసారం కష్టాలు రావడం సహజమే. అయితే నిజమైన భక్తులకు వారి కష్టాల యెడలగల భావన మరొకవిధంగా వుంటుంది. ''నమే భక్త ప్రణశ్యతి'' నా భక్తుడు నశించడు - బాధపడడు అని గీత చెబుతుంది. తన ఎదుట ఎన్ని అవాంతరములు, గందరగోళములు జరుగుతున్నా నిజమైన భక్తుని దృష్టి ఆ పరిస్థితులపైగాక, వానిని నడుపు దైవంమీద వుంటుంది. తన మనసు భగవంతునిపై లగ్నం చేసేందుకు వాటిని ఉపయోగపెట్టుకుంటాడు. కుంతీదేవి లాగ, ఎన్ని మార్పులు జరిగినా అవన్నీ ఆ భక్తునకు చివరకు అనుకూలంగానే ఫలితమిస్తాయి. ప్రస్తుతానికి కష్టంగావున్నా ముందురోజులలో అవి ఆ భక్తునకు మేలు చేసేవిగా వుంటాయి. గనుక నిజమైన భక్తుడు పరిస్థితులపైగాక వానిని నియమించి నడుపుతున్న భగవంతునిపై మనసు లగ్నం చేస్తాడు.

ఏనాడైనా నీ మనసులో ఆందోళన, భయము, worry వచ్చాయంటే ఆరోజున నీ ధ్యాస భగవానునిపై సరిగా లగ్నంకాలేదని అర్థం. అంటే చాలినంత పారాయణ జరుగలేదని, ఆ జరిగిన పారాయణలోకూడా నీ మనసు సరిగా లగ్నంకాలేదని అర్థం. గనుక whenever you are worried you have to note that your anusthana is not up to mark. So be alert and go deep into parayana and satsanga. You take the example of an old student Chennaiah.

ఈ చెన్నయ్య B.A. చదివేరోజులలో రేపు పరీక్షవున్నాసరే ఆరోజు 'సాయి చరిత్ర, వగైరా వ్రాయాలంటే వచ్చి వ్రాసేవాడు. అయినా అన్నింటిలో 1st class వచ్చేవాడు. M.Sc., చేశాడు, T.M. (భావాతీత ధ్యానము) ట్రైనింగుకు పంపారు. కానీ అక్కడ సరిగా ఉండక ఉద్యోగాల కొరకు interviewకు వెళ్ళను మొదలుపెట్టాడు. ఏ ఉద్యోగమూ రాలేదు. సరిగదా T.M. trainingలో days పోయాయని fail చేశారు. తరువాత అతడు realise అయి ఏడు వారాలు తీవ్రంగా పారాయణచేస్తే వెంటనే lecturerగా ఉద్యోగం వచ్చింది. ఇదే పని మొదటనే చేస్తే తప్పక త్వరగా settle అయివుండేవాడు.''



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


ప్రారబ్ధఖర్మా? పూర్వ కర్మా ?

సార్ సమాధానం:పూర్వజన్మ కృతం కర్మ౦తద్దైవంఇతిగచ్చతి : పూర్వము అంటే మన ప్రస్తుత కనురెప్ప పడక ముందు వరకు అని గుర్తించమని శ్రీ సార్ హెచ్చరిక. పూర్వ కర్మఅనుసరించి విధి నిర్ణయం / దైవ నిర్ణయం ఏర్పడగా, ఈ(కర్మ చే ఏర్పరుచు కున్న) ముందు నిర్ణయం పై మన భావం ఎలా ఉండాలో శ్రీ మాష్టారి మాటల్లో:

మాస్టరుగారు వివరించారు : ''విధి నిర్ణయంపై అచంచల విశ్వాసంతో ధర్మం తప్పకుండా నడుచుకోవడమొక్కటే మనం చేయగలిగింది. ఏ శరీరానికి ఏమేమి అనుభవం కావాలో, అవన్నీ ముందే నిర్ణయించబడివుంటాయి. అవి ఆ శరీరానికి అనుభవమై తీరుతాయి. ఎక్కువగా అనుభవించాలనే మిషతోనో, తప్పించుకోవాలనే మిషతోనో అధర్మంగా ప్రవర్తింపచూడటం పనికిరాదు. అలాంటి ప్రవర్తనవలన మనకు చెడ్డ సంస్కారాలు develop అయి; నీచ జన్మలకు పునాదులేసుకుంటామన్న మాట. ఇష్టాయిష్టాలు లేకుండా బాబా సంకల్పాలకు వినమ్రులమై తల ఒగ్గడమే మనం చేయదగ్గపని. మనకేదైనా విధినిర్ణయం మార్చడంవలన మనకు మంచి జరుగుతుందని బాబాగారు తలుస్తే, తప్పక ఆ నిర్ణయాన్ని మారుస్తారు. మనం అడగనక్కరలేదు''.

మధ్యలో సత్యంగారు కల్పించుకొని, ''నిర్ణయంవున్నా మన ప్రయత్నంతో Counter చేసి తప్పుకోవచ్చు గదా! గనుక ఆ నిర్ణయం మార్చవచ్చు'' అన్నాడు. అప్పుడు మాస్టరుగారన్నారు : ''సాధారణ మనుషుల్లో లక్షకు ఒక్కరు కూడా అంత గట్టిగా ప్రయత్నంచేసి విధిని మార్చే పట్టుదల గలవారై ఉండరు. ఉదా:- దేవాలయానికో, సత్సంగానికో పోవాలని వస్తుంటాడు. ఆనాటి సత్సంగంలో అతడు పాల్గొనేటట్లు ముందు నిర్ణయం లేదు. గనుక మధ్యలో friend కనిపించి మాటలు పెట్టుకుంటాడు. వాణ్ణి వదలకొట్టుకోలేడు. 50% వదలకొట్టుకొని వస్తున్నా మరొకడు వచ్చి ఏ సినిమాకో, షికారుకో రమ్మని బలవంతం చేస్తాడు. వెంటనే వెళ్తాడు. అంతేగానీ నేను సత్సంగానికి వెళ్ళాలి రాలేను అని ఖండితంగా చెప్పలేడు. అలాచెప్పే స్తోమతు లక్షకొకరికికూడా ఉండదు. అలాంటి స్తోమతువుంటే అక్కడికి పోకుండా సత్సంగానికి వచ్చి బాబాకు ప్రార్థన చేయడమే సరియైన మార్గమని తడుతుంది. ఇలాగే అనేక అవరోధాలవలన మన ప్రయత్నాలు జరుగవు. అంతా విధినిర్ణయమే జరుగుతుంది. జరిగేది విధినిర్ణయమే అయినా అహంకార యుతమైన మన అంతరాత్మలు అంతా నా ప్రయత్నముతోనే సాధించానని భ్రమిస్తూ, అనవసరమైన బంధాలు పెంచుకొని జననమరణ చక్రంలో పరిభ్రమి స్తుంటాము'' అన్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అయితేప్రారబ్ధ నిర్మూలనకు మార్గం ఏమిటి ? "కృతం కర్మం–తద్దైవంఇతిగచ్ఛతి" . శ్రీ మాష్టారి మాటల్లో"Live at the Present".

వర్తమానంలో పూర్వ కర్మ –ప్రారబ్ధం తొలగటానికి, లేదామంచి మార్పుకు,ఏమి ప్రయత్నం చేయమన్నారో గుర్తు తెచ్చుకుందామా?

ఈక్రింది సంఘటనల ఉదాహరణతో శ్రీ మాస్టారు కృషి–మానవ ప్రయత్నం గూర్చి వివరిస్తున్నారు:


మార్చి 1980లో మెట్టునుండి ఒక విధవరాలు తన 14సం॥ పిల్లవానిని తీసుకొని మాస్టరుగారి దగ్గరకొచ్చింది. ఆపిల్లవాడు అదోరకంగా వుంటాడు. చదువుకోడు - బాబా చరిత్ర పారాయణ - పూజ, భజన ఎంతచెప్పినా చేయడు. చదువులో మొద్దు. దానికి తగినట్లు ఎప్పుడూ అనారోగ్యము. దానికి తగినట్లు బీదరికము. ఆ పిల్లవానికి మాస్టరుగారొక కథ చెప్పారు :

"ఒక తండ్రికి ఇద్దరు కొడుకులున్నారు. తండ్రి వాళ్ళిద్దరికీ ఆస్తి సమానంగా పంచియిచ్చాడు. ఒకడు తన ఆస్తినంతా జాగ్రత్తచేసుకొని కష్టపడి పనిచేసి, పంట పండించి పైకం కూడబెట్టి క్రమంగా వందఎకరాల ఆసామియై సేద్యగాళ్ళచేత సేద్యం చేయిస్తూ హాయిగా వున్నాడు. రెండవవాడు అంతా త్రాగి, జూదమాడి పోగొట్టుకొని అప్పుల పాలయ్యాడు. ఇంటినుండి బయటకొస్తే కట్టేసి తన్ని చొక్కా, లాగు పెరుక్కునేటట్లు తయారుయ్యాడు. అప్పుడు దేవుని ప్రార్థించాడు - 'స్వామీ, ఇక నేనెప్పుడూ ఇలా చెయ్యను. ఈ అప్పుల వాళ్ళనుండి రక్షించు' అని. దేవుని దయవల్ల ఆనాటి బాకీలవాళ్ళు పోతేపోవచ్చు, మిగిలిన పాత బాకీలవాళ్ళు పోతారా? ఓ దేవుడా, నీకు మొక్కానుగదా. మరలా అప్పులవాళ్ళబాధ పెట్టావే, అట్లాగయితే నీకు మొక్కను పొమ్మన్నాడట. దేవునికి నష్టమా? అట్లాగే మనం చేసిన పూర్వకర్మ మనలను వదలదు. దేవుని ప్రార్థిస్తే వెంటనే మంచి ఎలా జరుగుతుంది? మనం కొన్నాళ్ళు ప్రార్థించి బుద్ధి గల్గివుంటే దేవుడు నీ ప్రారబ్ధాన్ని తగ్గిస్తాడు.

ఎక్కువకాలం జైలుశిక్ష వేసినవానికి వాడు ఇకనెప్పుడు అలాంటి తప్పుచేయడు అనేటంతగా వాని నడవడిలో మార్పు వచ్చి - జైలు ఆఫీసర్లకు వానిపై నమ్మకమేర్పడితే శిక్షాకాలం తగ్గించి ముందుగానే విడుదల చేస్తారు. అలానే మనమూ మన సత్ప్రవర్తన, భక్తి విశ్వాసాలవలన భగవంతుని మెప్పిస్తే మన ప్రారబ్ధం కూడా తీసేసి కృష్ణాబాయమ్మను రక్షించినట్లు, ఉపాసనీబాబాను రక్షించినట్లు దేవుడు రక్షిస్తాడు. కష్టపడి పనిచేస్తే అన్నలాగా హాయిగా వుంటాము. అంటే కాలం వ్యర్థం చేయకుండా అవకాశం పాడుచేయకుండా భగవంతుని ప్రీతికొరకు మంచిచేస్తే మనకు లాభం వచ్చి పుణ్యం వలన సుఖపడు తాము. అలాగాక తమ్ముని వలె కాలాన్ని, అవకాశాన్ని దుర్వినియోగంచేస్తే



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

---

బాధపడతాము. 'ఓ భూమీ! నీవు నాకేమి పెట్టావు?' అంటే 'ఓరి చవటా! నీవు నాకేమి ఎరువు వేశావు?' అంటుంది. 'ఓ పుస్తకముల కట్టా, నిన్ను నేను భద్రంగా ఇంటిలో ఉంచానుగదా, నాకేమి నేర్పావు?' అంటే 'ఓరి దద్దమ్మా! నన్ను నీవు చదివావా?' అంటుంది. కనుక కష్టపడి శ్రమచేస్తేనే ఫలితం దక్కుతుంది. బాబా చెప్పింది అవగాహనతో ఆచరించాలి. అందుకే మొదట చక్కగా పారాయణ చేయాలి. అప్పుడు బాబా మన ప్రవర్తనకు సంతోషించి మనకు సహాయం చేస్తారు'' అని ఆ పిల్లవానికి ఊది, అరటి పండు ప్రసాదం యిచ్చి పంపారు.

అయితే మన ప్రయత్నమే సర్వాన్ని సాధించ గలదా? మన కృషి కి తోడు ఉండవలసినది ఏమిటి?


కృషిని సరైన దోవన నడిపి, సరైన ఫలితం వచ్చుటకు కావలసినదిఅవగాహన, విశ్వాసము– దైవం, గురువు పై దృఢ విశ్వాసము

ఈ మార్పును ఎలా సుగమం చేస్తుందో అవధూతలీల లోని ఈక్రింది వాక్యాలు తెలుపుతున్నాయి:



అజ్ఞానం వలన దేహ పరిమితమైన మనకు మన దేహంలోని అన్ని అవయవాలు ఇంద్రియాలు కూడా మన అధీనంలో వుండవు. గురు కృపవలన దేహ భ్రాంతి నతిక్రమించిన శ్రీస్వామివారి వంటి జ్ఞానులు విశ్వమంతా తామేయై యుండడమేగాక పిపీలికాది బ్రహ్మపర్యంతం సర్వమూ తమ యధీనములో నుంచుకొనగలరు. కనుకనే వారవసరమని తలచినప్పుడు మన కర్మ సూత్రాలను గూడా సడలించి భక్తరక్షణ గావించగల సర్వసమర్థులైయుంటారు. అయితే అట్టివారి కృపను పొందే విధంగా మన జీవిత విధానం నడుపుకోవాలి. ఆ విధంగా జీవించిన ధన్య జీవులెందరో అట్టివారి కృపకు పాత్రులయ్యారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి




అజ్ఞానమనే కటిక చీకటిలో అహంకారమనే మొసళ్ళతో పోరాడే మనకు 'కర్మ దాటనెవరి తరము! నొసట వ్రాసిన బ్రహ్మరాత తప్పింప ఎవ్వరికీ శక్యముకాదు' అనే మెట్ట వేదాంతం బాగా వంటబట్టి మహనీయులెంతటి దయామయులో మనకు అనుభవం కాకుండా చేస్తుంది.

పూర్వ పుణ్యం వలన సద్గురు కృపకు పాత్రులైన వారెంతటి చెడ్డ కర్మనైనా, ఎట్టి బ్రహ్మరాతనైనా సునాయాసంగా తప్పించుకొని గమ్యం చేరగలరని శ్రీస్వామివారు, శ్రీ శిరిడీ సాయి వంటి మహనీయుల చరిత్రలేగాక మన సమకాలికులైన సోదర భక్తుల అనుభవాలు నిరూపిస్తున్నవి. సద్గురుకృప యనునది మనం ప్రార్థించిన సమయములలోనే గాదు మనం ఏమరుపాటుగా నున్నప్పుడు కూడా వెన్నంటి మనలను రక్షిస్తుందని ఈ క్రింది నిదర్శనములు తెలుపుచున్నవి.

శ్రీ సార్ ఆయాస నివారణ, గురుస్తుతి లోని ఎన్నో అనుభవాలు ఈ వివరణలకు ప్రత్యక్ష నిదర్శనాలుగా మనం గుర్తు తెచ్చుకోవచ్చు. మనకు శ్రీ స్వామి, సాయి, మాష్టారు, సార్ లో చేసిన మేలు దివ్యనుభావాలు కూడా గుర్తు తెచ్చుకో మనవి.

శ్రీమాష్టారి మాటల్లో మరింత వివరంగా సద్గురుని పాత్ర ఏమో ఇచ్చట గమనిద్దామా??


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సద్గురుని పాత్ర!


నేను :- సార్! మన ఖర్మ ఎలా ఉంటే అలాగే జరిగితీరుతుందికదా?

మాష్టరుగారు :- ఔను, నిజమే.

నేను :- అలాంటప్పుడు సద్గురువుతో పనేముంది?

మాష్టరుగారు :- సద్గురువు విషయంలో సాధారణమైన సూత్రాలు పొసగవు. ఒక భక్తుడు సద్గురుని కృపకు పాత్రుడయ్యాడంటే అతనిని సద్గురువు ఎలా నడిపిస్తాడనేది చాలా చిత్రంగా ఉంటుంది. ఆ భక్తునికి సంబంధించిన భవిష్యత్తును గూర్చిన ఫిల్మంతా సద్గురుని పరమవుతుంది. కావాలంటే ఆ ఫిల్ములో అవసరమైన భాగాలు కాల్చేసేదానికి గాని, ఆ ఫిల్ములోని బొమ్మలు మార్చి వేరేవి వ్రాసేందుకుగాని, లేక ఆఫిల్ములోని కొన్నిభాగాలు ప్రస్తుత జీవితంలో అనుభవానికి రాకుండా మరొక జన్మకు మార్చేందుకుగానీ, లేక అదే జీవితంలో ఆ వ్యక్తి ఆధ్యాత్మికంగా బాగా ఎదిగి ఆ అనుభవాలకు చలించకుండా ఓర్పుతో అనుభవించే మరొక భవిష్యత్ కాలానికి మార్చడానికిగానీ ఆయనకు అధికారముంటుంది. గనుక సద్గురు కృప పొందిన వారికి సద్గురువు చేయలేనిదంటూ ఏమీలేదు. ఆ భక్తుని ఆధ్యాత్మిక పురోభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సద్గురువు ఏమైనా చేయగలరు. ఒక్కొక్కప్పుడు ఆభక్తుని ప్రారబ్ధాన్ని స్వప్నాలలో అనుభవింపజేయడం, జాగ్రత్తులో దాని బాధ లేకుండా చేయడం కూడా మనం చూస్తాము. బాబా చరిత్రలో రక్తం కక్కుకునే క్షయవ్యాధిగ్రస్తుని చెడ్డకర్మను స్వప్నంలో టీచర్ కొడుతుంటే అరచేతులనుండి రక్తం కారుతూ అతడు తీవ్రంగా ఏడుస్తాడు. మరొకరోజు ఎవరో రోడ్డు రోలరును అతని గుండెలమీద నడుపుతున్నారు. అతడు భయంకరంగా ఏడుస్తున్నాడు. తర్వాత స్వప్నం అంతరించింది. ఆ భక్తునికి ఆరోగ్యం చేకూరింది. గనుక మన ఆధ్యాత్మిక, లౌకిక అభివృద్ధి దృష్ట్యా సద్గురుని పాత్ర గణనీయంగా ఉంటుంది. ఐతే సద్గురుని కృప పొందడంలోనే భక్తుని సామర్థ్యమంతా ఇమిడి ఉంటుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


పులి నోటి బడ్డ పేట!

"పులి నోట బడ్డ పేట వలె సద్గురు కృపకు పాత్రుడైన వాడెప్పుడూ విడువ బడడు. సద్గురువు పులి వంటి వాడు. మనం పేట వంటి వారము. మన కృషి అంతా పులి నోటిలో పడేందుకేనని గట్టిగా విశ్వసించి అందుకు అర్హత సాధించాలి. అందులో సాధకుని సామర్థ్యమంతా ఇమిడి ఉంది. సద్గురుని కృప పొందాక ఇక మన పని పూర్తయిందన్నమాటే. వారి కృప పొందడమనే కర్తవ్యం మన పై ఉంది. అందుకే పూర్వ జన్మలో చేసింది మరు జన్మకు పెట్టుబడిగా మనకి లభిస్తుందని పెద్దలు చెప్పారు. ఇక్కడ పూర్వజన్మ అంటే తల్లి గర్భవాసంలో జన్మించడమనే భావం చాలా తప్పు. ప్రతి సెకండ్ మరుజన్మ అనేది నిజమైన అర్థం. అందుకే శాస్త్రంలో ఇప్పుడు చేసే మన ప్రయత్నం ద్వారా పూర్వ చేసిన కర్మలను దహించి వేస్తూ ముందుకు సాగు అని చెప్పారు. అందుకే గీత లో యోగి తన ప్రయత్నం ద్వారా మనో మలినాన్ని తొలగించుకోవాలి అని చెప్పారు. గనుక మన ప్రయత్నానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అందుకే బుద్ధుడు శ్రద్ధ అనకుండా కేవలశ్రద్ధ అంటారు. భక్తి అనకుండా కేవల భక్తి అని adjective వాడారు. గనుక ఎటు చూసినా మన ప్రయత్నం గొప్ప పాత్ర వహిస్తుంది. ఇతరుల ప్రయత్నానికి మనం సహకరించి ముందుకు సాగే విధంగా చేయడం గూడా సాధనే. అలా సహకరించడం పుణ్యకర్మే అయినా అది మన సాధనను ముందుకు తీసుకు పోతుంది" అని శెలవిచ్చారు.

అయితే అలా సద్గురు కృపకు పాత్రులవ్వలంటే మనం చేయవలసినది ఏమిటి ? మన ప్రయత్నంతో సాధించవలసినది ఏమిటి? శ్రీమాస్టారి మాటల్లో విందామా?

"Live at the present moment - live at the present moment" అని మాస్టరుగారు ఎన్నిసార్లు బోధించారో చెప్పలేను. అలా ఉండలేక మనసు past or futureలో పరుగులెత్తి ఆలోచనల రూపం ధరించేది. ఒకరోజన్నారు -


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

''అది అలా తిరుగుబోతు గాకుండా చేయాలంటే వివేక వైరాగ్యాలకుతోడు అంతులేని విశ్వాసం ఉండాలి. దేనిమీద? సద్గురు సాయినాథుని అనంతప్రేమ స్వరూపంపైన. వారి సర్వజ్ఞత్వం, సర్వసమర్థత్వంపై విశ్వాసముండాలి. దీనికితోడు మన నిరహంకారస్థితి సహజసిద్ధమై ఉండాలి. అంతా చేసేది ఆయనైతే మన ఆలోచనలు కార్యరూపం దాల్చి మనకేమి మేలు చేయగల్గుతాయి అనే వివేకం ఉండాలి.

''ఉదాసీనోగత వ్యథః -

సర్వారంభ పరిత్యాగీ యోమద్భక్తస్సమేప్రియః''


అన్న గీతావాక్యం పై దృష్టి నిలిపి గతంగూర్చి ఆలోచన, భవిష్యత్తును గూర్చిన చింతలేకుండా జీవిస్తుంటే **live at the present moment** అవుతుంది'' అన్నారు.

అన్ని బోధలకంటె ఇది నాకు చాలా మంచి బోధ అయింది. పై గీతాశ్లోకం నిరంతరం గుర్తుంటేచాలు. అల్లామాలిక్ అయినప్పుడు ఇక నా ఆలోచనలతో పని ఏముంది? నా ఆలోచనలన్నీ నా అహంకారానికి గుర్తులే అనేది నిరంతరం మరువరాని సత్యం అన్నమాట.

''కావాలనే కోర్కెలన్నీ విడనాడి నన్నే శరణు పొందు'' అన్నారు సాయినాథుడు. ''ఆశపోతే అంతా పొంతుండ్లాయ్య'' అన్నారు శ్రీ వెంకయ్యస్వామివారు.

తాజుద్దీన్ బాబా మాటను దమ్మపేట లక్ష్మిగారు ఒక చక్కని వాక్యంలో ఇమిడ్చారు. 'పనిగట్టుకొని ఆలోచనా స్రవంతిని అరికట్టుటే సాధన' అని. మనం **present moment**లో నివసించకుండా **future or past seconds**లో నివసిస్తూ ఆ ఆలోచనలు చేస్తుండేందుకు కారణం - పై మహాత్ములు చెప్పిన కావాలనే కోరిక, ఆశ అనే సంస్కారాలే గదా కారణం. తాజుద్దీన్ బాబాగారు చెప్పినట్లు ఆలోచనా స్రవంతిని అరికట్టాలి. అసలు ఆలోచనలు ఎందుకు కల్గుతున్నాయో తెలుసుకుంటే తర్వాత అరికట్టడం సులువు. దీనికిగూడా పూజ్య శ్రీ మాస్టరుగారు చక్కగా వివరణ ఇచ్చారు. ''ఆలోచనలకు కారణం ఏమిటంటారు? అజ్ఞానం. అజ్ఞానం అంటే ఏమిటి? అన్నీ మన సంకల్పాను సారమే జరుగుతున్నాయనీ, జరగాలనీ అనుకోవడం. కానీ ఈ సృష్టిలో ఏ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఇసుకరేణువు ఎక్కడ వుండాలో ముందే నిర్ణయమై ఉంది. ముమ్మాటికి అంతే. లేకుంటే సూర్యచంద్రులు, గ్రహాలు ఇంత నిర్దుష్టంగా పరిభ్రమించే ప్రసక్తే లేదు. మన ఋషులు చెప్పింది, నేటి scientific విజ్ఞానం చెప్పేదీ అదే. మహాత్ములందరూ చెప్పిందీ అదే. కబీరు చెప్పినట్లు ఏ ధాన్యపుగింజ ఏ జీవి నోట్లోకి పోవాలో ముందే దాని మీద వ్రాసిపెట్టబడి వుంటుందట. ఆ అక్షరాలు మన చర్మచక్షువులకు కనిపించకపోవచ్చు. మరి అదే నిజమయితే మన ఆలోచనలకు తావేముంది? మనం ఆలోచించినా, ఆలోచించకున్నా మనకు రావలసినవి వచ్చి తీరుతాయిగదా! మనకు ప్రాప్తంలేనివి, మనం ఎంత గింజుకులాడి ప్రయత్నించినా మన కర్మానుసారంగా ముందే నిర్ణయమున్న దానికంటె అధికంగా మన ప్రస్తుత ప్రయత్నంవల్ల, ఆలోచనలవల్ల మనకేమి అనుభవానికిరావు. ఇదే జనకుని రాజభోగముల విషయంలో జరిగింది. వారు సన్యాసితోటి అడవిలోనికి వెళ్ళగా (సుఖాలను త్యజించి) అక్కడకూడా ఆ టైమ్‌కు అవి లభ్యమయ్యాయి. మన ప్రారబ్దంలో అవసరాలు పొందేందుకు కొంత కృషి చేయాలని వ్రాసిపెట్టియుంటే మన ఆలోచనతో నిమిత్తం లేకుండా అప్పటికప్పుడు మనమే ఆయా పనులు నిర్వర్తించి తీరుతాము. అందుకు మన ఆలోచనకు తావేలేదు.

So life at the present moment అదే మన ధ్యానంలో సాయికి విన్నవించుకోవలసిన ముఖ్య ప్రార్థన. మనలగురించి ఎవరేమనుకుంటారోనన్న, ఈలాంటి భావాలు మనస్సులో లేకుండా సాయిపై మనసు లగ్నం చేయడమే ధ్యేయం.

## మానవ ప్రయత్నము – ఆలోచన


మాస్టరుగారు ఒంటరిగా దొరికారంటే వెంటనే అడిగేందుకు రెడీగా నా దగ్గర ప్రశ్న ఉండేది. 'ఆలోచనలను అరికట్టడమే సాధన గదా సార్ - మరి మనకు ముందుగా ప్లాను, ఆలోచన లేకుండా పనులెలా జరుగుతాయి?' అని ఒకసారి అడిగాను.

'ఆలోచనే అక్కరలేదు సుబ్బరామయ్యా, ఆ పనిచేయవలసినట్లు వున్న మన పూర్వ కర్మే మనచేత ఆ సమయానికి ఆ పనిచేయించి తీరుతుంది. ఆ కర్మే

మనలను ఆ పనిచేసేందుకు ముందుకు నెట్టి చేయిస్తుంది. నీవు ముందుగా ఎంతగా ఆలోచించినా ఆలోచించకున్నా ఆ విధంగానే పనిచేసి తీరుతావు. ఆలోచన అనవసరం' అని ఎన్నిసార్లు చెప్పారో చెప్పలేను. వారెన్నిమార్లు చెప్పినా నాకది హృదయగతం కాలేదు. ఆ కరుణామయుడు విసుగులేకుండా మరలా మరలా మాటలు మార్చి చెప్పేవారు. వారి సంకల్పబలం వలన కొన్నాళ్ళకు నాకీ విషయం బోధపడి హృదయగతమవసాగింది. అంతవరకు నాకు జరిగిన అనుభవాలే నాకు ఉదాహరణలయ్యాయి. 1. కలిచేడులో పూరింట్లలో బాడుగ కున్నాను. ఇల్లుకట్టాలనే ఆలోచనే లేదు. ఒకరోజు యూరినల్స్‌కు వెళితే మా డిపార్ట్‌మెంట్‌వారు ఒక బిల్డింగ్ పడగొడుతున్నారు. అందుకు ఖర్చు వెయ్యి రూపాయలన్నారు. ఒక్క పైసా ఖర్చులేకుండా నేను చేస్తానని చెప్పి ఆ బిల్డింగ్ నేనే పడగొట్టించాను. వందరూపాయల ఖర్చుతో 5 అంకణముల ఇంటికి సరిపడ ఇటుక వచ్చింది. ఇటుక ఫ్రీగా వచ్చింది గనుక సిమెంటురేకువేసి ఇల్లు కట్టాను. 2. నా కుమార్తెకు S.B.I.లో ఉద్యోగమొస్తుందని కలలోగూడా తలచలేదు. ఆలోచించలేదు. ఎల్లుండి last date for applying అని తెలిసింది. చిత్రంగా apply చేశాను. ప్రస్తుతం అదే ఆమె శాశ్వత ఉద్యోగమైంది. 3. నా college education అలాగే జరిగింది. హాస్టలులో అన్నం పెట్టకుంటేమానె పెట్టె పెట్టుకోనిస్తే చాలు సాయంకాలానికి 8 కి.మీ. నడిచి ఇంటికి పోతానని ఎన్నోసార్లు ఆ హాస్టలుకు తిరిగాను. ఇక విరమించుకోవాలని వస్తుంటే రాధయ్య అనే పుణ్యాత్ముడు తటస్థపడి 4 సం॥ freeగా అన్నం కూడా అదే హాస్టలులో పెట్టించాడు. 4. గొలగమూడికి కాపురం రావడం 5. గొలగమూడిలో రేకులిల్లు కట్టడం 6. గొలగమూడిలో మిద్దె కాపురం. 7. అమ్మాయి పెండ్లి చేయడం. పైపనుల్లో ఒక్క క్షణం ఆలోచనే లేదు. వాటంతటవే జరిగిపోయాయి. వ్రాస్తుంటే పుస్తకాలు చాలవు. గనుక ఆలోచనా స్రవంతి నరికట్టుటే సాధన. అని మాస్టరుగారు నా ప్రథమ సమాగమములో చెప్పినదే చేయవలసిన కర్తవ్యమని, ఆలోచనలు వ్యర్థమని చెప్పినది అక్షరసత్యమైంది.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి




శ్రీ దర్గాస్వామి

ఇది గ్రహించిన శ్రీ సార్ ఆచరించి చూపినది ఏమిటి ?

1. ప్రారబ్ధాన్ని సంతోషంగా అనుభవిమ్చటానికి సిద్ధమయ్యారు (ఆయాసం, పిల్లల ఆరోగ్యం, ఉద్యోగం విషయాలలోమానవ ప్రయత్నం లోపం లేకుండా చేసారు. కాని మాష్టారు, స్వామితో ఎంతో పరిచయమైనా వారిని ఆ విషయమై తానుగా అడగలేదు).
2. మారుగా ఎంత కష్టానికైనా ఓర్చి స్వామి సన్నిధికి, మాష్టారి సన్నిధికి వచ్చేవారు. వారి సన్నిధిలో ఎంతో శారీరిక సేవ (శ్రమ), మానసికజాగురతతో సాధన కూడా చేసే వారు.
3. కఠోర నియమ పాలన, స్వామి స్వప్న-ప్రత్యక్ష ఆదేశాలను తుచ తప్పక పాటించుటకు ఎంత కష్టం, నష్టం అయినా వెనుదిరగక చేసారు.
4. నిరంతరస్మరణ, బలహీనతలు – దుర్గుణాలు అనే దొంగలను గుర్తించి తొలగించు కోవటం పట్ల నిరంతర శ్రద్ధ సాధించారు.
5. అన్ని జీవులలో, తన ఆశ్రితులలో సైతం స్వామిని గుర్తించి, సేవిస్తూ జీవించారు.
6. సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవలు రూపుదాల్చిన తత్త్వం గా జీవించారు.

### శ్రీ సుబ్బరామయ్య సార్ దివ్య లీలలు:

**శివరత్నం** తన బంధువుల గురించి ఇలా చెప్తున్నా రు: మా అక్క కొడుకుని కాలేజీలో ఒక విషయమై ప్రిన్సిపాల్ అరిచాడు. ఆ బాధను తట్టుకోలేక ఎవరికీ చెప్పక ఇంటోంచి వెళ్లిపోయాడు. రెండు రోజులు చూసి మా బావ నాకు ఫోన్ చేసి చెప్పాడు. నేను అప్పుడు గొలగమూడిలో ఉన్నాను అని చెప్పి గొలగమూడి రమ్మని చెప్పాను. వారు వచ్చిన తర్వాత ఆ విషయం సుబ్బరామయ్య సార్ కి చెప్పాను. సార్ ఒక నిమిషం మౌనంగా ఉండి తర్వాత ఆయనతో మీరు మీ పిల్లవాడి గురించి వెతకటం ఆపేసి వెంకయ్య స్వామి దగ్గర 108 ప్రదక్షిణలు చేసి ఇంటికి వెళ్ళండి అని చెప్పారు. మా బావకు చికెన్ గునియా వచ్చింది. అందువలన ఆయనకు ఒళ్ళు నొప్పులు విపరీతంగా ఉండటంతో ప్రదక్షిణలు చేయాలంటే భయపడ్డాడు. కానీ స్వామి దర్శనం అయిన తర్వాత మనస్సు ఏమి మారిందో కానీ ఒళ్లునొప్పులతోనే ఏడుస్తూ 108 ప్రదక్షిణలు చేశాడు. ప్రదక్షిణలు చేసిన తర్వాత వాళ్ల ఊరు కి వెళ్లి ఇంటిలోకి వెళ్ళగానే వాళ్ళ అబ్బాయి తిరుపతి నుంచి ఫోన్ చేసి "నాన్నా! నేను తిరుపతిలో ఉన్నాను. మా కాలేజీ ప్రిన్సిపాల్ అరిచారని నేను చనిపో దామనుకున్నాను. కానీ నాకు మనసు మారింది. నేను ఇంటికి వచ్చేస్తాను" అని చెప్పాడు. ఇది కేవలం సుబ్బరామయ్య సార్ కృప. సార్ కి అన్ని విషయాలు తెలుసు. అంతేగాక ఆ పిల్లవాడి మనస్సు మార్చి ఇంటికి ఫోన్ చేయించి ఇంటికి తీసుకు వచ్చారు. సారు సర్వ సమర్థుడు!




శ్రీ షిర్డీ సాయిబాబా | శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి


రామకృష్ణ బట్టు గారు ఇలా చెబుతున్నారు : నేను చాలా సంవత్సరాల నుండి సినిమా థియేటర్ కి వెళ్లి సినిమాలు చూడడం మానేశాను. ఈమధ్య నేను సినిమా చూడొచ్చా లేదా అని చెప్పి చీట్లు వేస్తే స్వామి సినిమా థియేటర్ కి వెళ్లి చూడవద్దు అని చీట్ల ద్వారా చెప్పారు. ఆ రోజు సార్ తో మనస్సులో మాట్లాడుతూ సార్ మీరు చెప్పినట్లు సినిమా కి వెళ్ళలేదు కదా మరి నాకు ప్రమోషన్ ఇస్తారా అని అడిగాను. తర్వాత దాని గురించి మర్చిపోయాను. రెండు నెలల తర్వాత ఆగస్టు మొదటి వారంలో నాకు ఆఫీసులో ప్రమోషన్ వచ్చింది. ఆఫీసులో చాలా కాంపిటీషన్ ఉంది , కానీ నాకు ప్రమోషన్ రావడం సార్ కృపగా భావిస్తున్నాను. నేను మనసులో అనుకున్న దానికి సార్ విని దానికి తగ్గట్లు స్పందించి ఆయన కృప వహిస్తున్నారు.

**హైమవతి హైదరాబాదు ఇలా చెప్తున్నారు:** ఆగస్ట్ 4 వ తేదేన (2019) ఆదివారం ఉదయం సత్సంగంలో శ్రీ రామకృష్ణ ప్రమోషన్ గురించి చెప్పినప్పుడు నాకు ఒక అనుమానం వచ్చింది అది ఏమిటంటే సార్ మీరు నన్ను కూడా చూస్తున్నారా అని. సత్సంగం అయిన తర్వాత ఓ గంట సేపు పడుకున్నాను. అప్పుడు కలలో సార్ మంచం మీద కూర్చున్నారు. నేను సార్ దగ్గరికి వెళ్ళాను. సారు నన్ను ఒక చిన్న పిల్లని తీసుకుని ముద్దు పెట్టుకున్నట్లు నా చుట్టూ చేయి వేసి ప్రోత్సహించినట్లు తట్టి ముందరకి వచ్చి నా బుగ్గ మీద రెండుసార్లు ముద్దు పెట్టారు. దానితో సా ర్ నన్ను అబ్జర్వ్ చేస్తున్నారని తెలుసుకుని ఆనందపడ్డాను. నేను అనుకోగానే నాకు సా ర్ స్వప్నదర్శనం ఇవ్వటం కేవలం ఆయన కృప.

**ప్రసాదు బెంగళూరు ఇలా చెప్తున్నారు:** ఆగస్టు ఎనిమిదో తారీకున తెల్లవారుజామున 4:30 కి నిద్ర లేచి వాలు కుర్చీలో కూర్చొని స్వామి వంక చూస్తూ నేను నిద్ర పోయాను నిద్రలో నేను రెడీ అయ్యి కూర్చున్న సార్ దగ్గరికి వచ్చాను. సార్ నాతో అవధూత లీల చదువు అని చెప్పారు. నేను సార్ కూర్చున్న వెనకాల గదిలోకి వెళ్లి వెతికితే అక్కడ నాకు పుస్తకం కనబడలేద. నాకు నిద్ర నిద్ర నుంచి మెలుకువ వచ్చింది. అవధూత లీల తీసుకుని చదవడం స్టార్ట్ చేశాను. అంటే ఆగస్టులో వెంకయ్య స్వామి ఆరాధన ఉంది. దానికి ముందర స్వామి చరిత్ర పారాయణ చేయడం మంచిది అని సార్ చెప్పినట్లు ఉంది. సార్ గుర్తు చెయ్యక పోతే నేను పారాయణ చేసేవాడిని కాదు. కానీ సార్ అనంత కృపతో నేను ఆరాధన ముందు ఏమి చేయాలో అది నేర్పిస్తున్నారు.

2004 వ సం|| ఫిబ్రవరి నెలలో **గుంటూరు శివకుమారి టీచరు గారు** తెల్లవారు ఝామున 5 గం|| 30 ని||లకి పూజ అయిన తర్వాత గొలగమూడి స్వామి సమాధి దర్శనం చేసుకుంటుంటే సార్ మందిరంలో కూర్చుని కనిపించారు. బాగా గడ్డం, నీరసంగా వున్నారు. చలి వలన అలా ఉందనుకుని అక్కడ ఉన్న ఒకతనిని ఆయన ఎవరు అని అడిగితే 'సుబ్బరామయ్య అయ్యవారు' అని చెప్పాడు. దర్శనం చేసుకున్న వెంటనే సార్ దగ్గరకి వెళ్లి 'ఏమిటి సార్ ఆరోగ్యం బాగోలేదా?' అని అడగంగానే సార్ పైకి లేచి "ఏం నువ్వేమన్నా బాగు చేస్తావా " అని అంటూ **నాలుగు అడుగులు బయటకు నడుస్తూ అదృశ్యం అయిపోయారు** . ఒక్కసారి షాక్ చెందిన శివకుమారి గారు తేరుకుని సార్ సాయిమాస్టర్ నిలయంలో ఉదయ ఆరతికి వస్తారు కదా అని వెంటనే సాయిమాస్టర్ నిలయంకి వెళ్ళారు. **అక్కడ సార్ తెల్ల పంచె , కండువా లో నీటుగా గడ్డం లేకుండా చాలా హుందాగా వున్నారు** . శివకుమారి గారిని చూసి చిరు దరహాసం చేసి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆరతిలో నిమగ్నమై పోయారు. ఈ విషయం తెలిసి వేణుగోపాల్ గారు సార్ ని అడిగితే **"'చైతన్యం ఎక్కడ లేదు , వేణూ!"** అని నిర్లిప్తంగా అన్నారు.

**సార్ లెటర్లు**



**శ్రీ సార్ ఈ లెటర్ లో బిడ్డల భవిష్యత్తు దైవ నిర్ణయం అనీ– మనం చేయవలసిన ప్రయత్నంతో బాబాను చింతించే మనస్సు ఉంటే అంతా ఆనందమేఅనేఅద్భుత సత్యాన్ని సరళ భాషణముల తో వెదజల్లుతున్నారు:**

గొలగమూడి

11-7-2000


పూజ్య గురుబంధువులైనK.భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు కలుగవలెనని ప్రార్థిస్తూ పె మీరు .వ్రాయడం .సు. పంపిన21 రూ M.O. అందింది.దేనికైనది వ్రాయలేదు తెలుపవలసినది .

అంతకు ముందు వ్రాసిన letter అందినది మీ బాధను శ్రీ మాష్టారు గారు తీర్చ వలసిందే . మీ బాధ అర్థమయింది .గానీ మానవుల వల్ల కాదు.

మా లాంటి వాళ్ళము ఎన్నయినా చెబుతుంటాము అనుభవించే మీకు సాధక బాధకాలు మానసిక బాధ . ఎందుకు నిలవడం లేదో అది సాయికే (విశ్వాసం) అయితే మీకు శాశ్వతంగా హృదయంలో .తెలుస్తుంటాయి .తెలుస్తుంది

మీరు మీ బిడ్డల భవిష్యత్తు తలచుకొని అంతగా ఎందుకు బాధ ప డి పోతారు? మా వాళ్ళంతా ఉన్నత స్థాయిలో ఉంటే నా బిడ్డలు తక్కువ స్థాయిలో ఉంటే నే నెట్లా సహించగలను అంటారు మీరిచ్చిందే మీ బిడ్డలకు ఉంటు .ందా? అంతకంటే గొప్ప వాళ్ళు కాకూడదా కట్టెలు ఆమే తెచ్చుకొని .మా అమ్మ ప్రతి పూట వడ్లు దంచి మమ్ములనుచాకింది ! మరి ఈ రోజు మేము ఏమి చేయక .వంట చేయాలిుండా నెలకు నాలుగు వేల పెంక్షన్ తో జీవిస్తున్నాము మేము . ఇలా జీవిస్తామని ఆమె అనుకున్నదా? ఆమె ఎప్పుడూ మా భవిష్యతును గూర్చి తలంచనే లేదు మా చేత గొడ్లు . . ఉద్యోగం చేసేటప్పుడు కూడ ఆమె గడ్డి తెచ్చి బర్రెలు మేపుతూ నన్ను తెమ్మని చెప్పి తెప్పించేది .చాకిరిచేయించేది తల్లి మాట కాదనలేక వెళ్లి తెచ్చేవాడిని **.అసలు భవిష్యత్తును గూర్చి తలంచడం సాయి భక్తులకు పనికే రాదు** .I.A.S. చదివిన మాష్టారు గా రికి ఉద్యోగం పోయిన క్రొత్తలో అన్నానికి కష్టమై ంది **.ఆయన మరు పూటకు అన్నం ఎట్లాగాలని**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**యోచించలేదు అందరికి ఆయనే పెడతా . సాయియే అన్ని సమకూర్చారు .డు మనమంతా ఆయన బిడ్డలమే కదా .? మనకు కష్టమయితే వారికి కష్టం లేదా!**

**అసలు సాయికి పగ్గాలప్పగించాక చింతకు తావేలేదు.**

**బిడ్డల ఆరోగ్యం బాగా ఉండాలని సాయిని ప్రార్థించాలి వాళ్ళ ప్రవర్తన చక్కగా ఉండాలని .అంతే కాని సిరి సంపదలు కాదు . అంతే గాని వారికి .ప్రార్థించుప్రారబ్ధంలోలేనివి సమకూర్చమని అడుగ రాదు.ప్రారబ్ధంలో ఉండేవి రాక తప్పవు .**

మరలా వ్రాస్తున్నాను మనకంటే క్రింద తరగతిలో తిన తిండి , గూడు, కట్టుబట్ట లేని వారిని గూర్చి చింతించి మనం తృప్తిగా ఇంత వరకైనా ఉన్నామని తృప్తి పడాలి.

మాష్టారు గారి జీవిత మంతా మనకు నేర్పే గొప్ప పాఠం అదే కాలేజీ లెక్చరర్ గా ఉండి రాత్రి మిగిలిన అన్నంలో పాలు . పోసి తోడు పెట్టి యర్రగడ్డలు తరిగి వేసి, టిఫిన్ కు బదులు తినేవాడు అలా మిగిలిన డబ్బంతా ఇతరుల కొరకు . . ఉపయోగించే వాడుమనం **అలాగే ఇతరుల కొరకు శ్రమిస్తే సాయి ఆనందిస్తాడు .మన వారే బాగు పడాలని చింతిస్తుండడం స్వార్థం అవుతుందిమరు పూట., మరు రోజును గూర్చి చింతించకుండా కాలం గడపటం గొప్ప సాధన. గతాన్ని గూర్చి చింతించకు , రేపటి గురించి మరుక్షణం ప్లాన్ వేయ వద్దు . ఈ క్షణంలో నివసించు అన్నారు .మాష్టారు గారు అన్న మాష్టారు గారి మాటలు " కష్టాలు గూడా అనుగ్రహానికి గుర్తు " మీద విశ్వాస ముంచి జీవిత యాత్ర సాగించండి.**

**మనకు చింత భయము, ఆందోళన ఉన్నాయంటే సాయి మీద విశ్వాసము లేనట్లే అన్నారు మాష్టారు గారు .అది అక్షరాల నిజం.**

ఎంత భాగ్యవంతుడైన తినేది అన్నమే గదా ? కడుపు నిండినాక బంగారు పెడతానన్నా తినలేడు నా బిడ్డలకు అన్న . వస్త్రాలకు లోటు చేయను అని హామీ ఇచ్చారు !ఇక తక్కిన వన్ని లేకున్నా ఏమి పరవలేదు .

**బాబాను చింతించే మనస్సు ఉంటే అంతా ఆనందమే.**


**ప్రక్క గ్రామంలో ఆరతులప్పుడు గంటలు కొడుతున్నారని, సాయి ఆరతి వారి మందిరం ముందు డోలు, భాజంత్రీలు ఉన్నాయని వ్రాసారు గదా డోలు, భాజంత్రీలు ఉంటే అవి లయబద్ధంగా మనం పాడే పాటకు అనుగుణంగా మ్రోగిస్తారు కాని ఇష్టమొచ్చినట్లు గంటలు కొట్టినట్లు ఉంటాయా ! గంటలు కొట్టే వాళ్లు పాపం మూటగట్టుకుంటారని నేను వ్రాసినట్లు చెప్పు. షిరిడీ, శ్రీ వెంకయ్య స్వామి ఇతర మహాత్ములు మందిరాలు లేనిది ఆ మందిరములోనే చేస్తే గొప్ప అవుతుందని వాళ్ళ భావమయి ఉంటుంది అయితే ఆరతి సమయంలో గంటలు కొట్టవద్దని చెప్పండి. జరిగేటప్పుడు ఆరతి ముందు ఐదు దెబ్బలు కొట్టి ఆరతి మొదలు పెట్టబోతున్నట్లు దూరములో ఉన్న వాళ్లకు తెలుపడమన మాట.ఆరతి జరిగినంత సేపు ఎవరో ఒకరు అప్పుడప్పుడు కొట్టడం తప్పు .**

**శ్రీ స్వామి మీకు చింతలు లేకుండా చేయాలని ప్రార్థిస్తున్నాను ఆలోచన రాకుండా నిరంతరం మనసు మీద ధ్యాసను ఉండటమే .ఏ ఆలోచన లేకుండా ఉండాలని ఏమరుపాటు లేకుండా ఉండడం (శ్రద్ధగా) ఆధ్యాత్మిక బాటలో శక్తినంతా వినియోగించి కృషి చేస్తే కానీ ఫలితముండదు ఎన్ని అపవాదు లొచ్చినా ధైర్యంగా నిలిచినప్పుడే సాయి పైటన విశ్వాసం ధృఢంగా ఉన్నట్లు గుర్తు అది మరువవద్దు**

మీకు శాంతి ప్రసాదించమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తూ

మీ పె. సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**భవాని గారి కి సర్ letter :మన ప్రయత్నంతో చేయవలసినవి, ప్రయత్నానికిసంభందించనివి విడదీసి తెలుపుతున్నారు**


మాకు నాన్నగారు ఉన్నన్ని రోజులు మా అమ్మ నిత్యం వడ్లు దంచి మాకు హరిజనవాడలో గంపలో తీసుకుపోయిన సామానులు అమ్మి తెచ్చిన వడ్లు దంచి మాకు అన్నం వండిపెట్టేది. మరి ఈనాడు ఇంత ప్రయోజకులమైనామంటే అది మాతల్లితండ్రులుమాకిచ్చిన ఆస్తిపాస్తుల వలనవచ్చినవి కావు. **గనుక నీవు నీ బిడ్డల భవిష్యత్తు ఎట్లా ? ఆస్తిపాస్తులు లేకుంటే? అనిచింతించవద్దు. వారికి మంచి సంస్కారము చక్కని విద్యాబుద్ధులు నేర్పించు. నీ రెక్కల కింద పెంచి పెద్ద చెయ్యి. ఇతరులకు సహాయం చేసే బుద్ధిని వారికి ఉగ్గుపాలతో పెట్టిన విద్యగా చేస్తుండు. ఏ వస్తువునే గాని , ధనమునే గాని వృధా చేయరాదనే సంస్కారము నేర్పు. ప్రతి వస్తువు భగవంతుడు సృష్టించినదే. అది మన చేతికి భగవంతుడు ఇచ్చింది తోటి మానవులకు అది లేని వారికి అందించేదానికి కానీ , దానిని మితిమీరి అనుభవించేందుకు కాదనే విషయం వారికి బాగా నేర్పు. బాబా ఏమి చేశారు. తన బిక్షతో జీవిస్తూ తననాశ్రయించిన వారికి సర్వసౌకర్యాలు అమర్చేవారు.** అర్ధరాత్రి వచ్చిన అతిథులకు అన్నం పెట్టమని రాధాకృష్ణమాయి ఇంటికి పంపేవారు. ఎన్నో మిఠాయిలు పండ్లు వస్తే బిడ్డలకు పెట్టేందుకు భక్తులకు ఇచ్చేవారు. మనము అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి. **అందరిని మంచి వసతి గృహాలకు పంపి తను మాత్రము పాడుబడ్డ మసీదులో ఉన్నారు. అది మనము నేర్చుకోవలసినది . ఇతరులకు ఇవ్వడంలో సంతోషం పొందాలి. అప్పుడు దైవకృప కలుగుతుంది** . చిన్నప్పుడు మా మేనత్త ఇచ్చిన పాతగుడ్డలు నేను హుందాగా ధరించి సంబరపడేవాడిని. మరి ఇప్పుడు కొత్తబట్టలే ఒకరికి ఇవ్వగలిగే స్థితిలో ఉన్నాను. ఇది మా తల్లిదండ్రులు నాకిచ్చిన ఆస్తిపాస్తులు వల్లనా అమ్మా! 11వక్లాసు (SSLC) పాసైపదిరూపాయలు తీసుకొని మా తల్లిగారి ఆశీస్సులతో మద్రాసు వెళ్లాను. ఆ పది రూపాయలు రానుపోను చార్జీలకు సరిపోతాయి. మరి మద్రాసులో హాస్టల్లో చేరేందుకు తిరగాలి. చార్జీలకు డబ్బులేదు. కాలి నడకే. అన్నం అసలు లేదు. అలాంటి స్థితిలో నుండి ప్రస్తుత స్థితికి ఎదిగాను. ఇది కేవలం దైవకృపే. ఆ దైవకృపకు ఒకటే కారణమని నా నమ్మకం. చిన్ననాటి నుండి ఎందుకో తెలియని దైవభక్తి. గ్రామములోని పాడుబడ్డ దేవాలయంలోని శ్రీరాములు విగ్రహానికి తోటి పిల్లలందరినీ తీసుకుపోయి అభిషేకం చేసేది. అలాగే గ్రామదేవతకుచేసేది. సాయంకాలం గరుడగుమ్మం తీసుకుని ఇంటింటికి తిరిగి నూనె భిక్ష ఎత్తి దేవాలయంలో దీపం పెట్టే వాళ్ళము. మమ్మల్ని చూసి ఒక భజనబృందంతయారయింది. మాకు ఒక హరిజన టీచరు వచ్చారు. నా పుస్తకాలు చూసి ఆయన మహా ఆశ్చర్యచకితుడైపోయాడు. వాటిని ఎంత జాగ్రత్తగా వాడేవాడినో , ఆయనే నన్ను పై చదువులు చదవమని ప్రోత్సహించి , మావాళ్లు ఆర్థికంగా అసక్తులు అయితే అన్నం తినకుండా నిరాహార దీక్ష చేయమని సలహా ఇచ్చారు. అలా చేస్తే విధిలేక ఒకసారి ఏడో తరగతిలో చేర్చారు.

**ఇదంతా ఎందుకు చెప్పానంటే మనం చేసేది ఏమీ లేదు. అంతా దైవప్రేరితమే. మీరు చింతపడవద్దుఅని చెప్పేందుకు.**

ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నగేష్ ఆవేదనకి కారణమైన కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ శ్రీ సార్ ప్రారబ్ధము(కర్మ) - దైవనిర్ణయము- ప్రయత్నము – భగవత్ అనుగ్రహాల మధ్యవున్న సన్నని గిరిని విశద పరుస్తున్నారు.

**Nageshసార్ కు వ్రాసిన letter లభ్యం కావటం వల్ల నగేష్ letter, శ్రీ సార్ వ్రాసిన సమాధానం letter కూడా ఇక్కడ పొందు పరచడమైనది .**

13-02-06

Hyderabad

డియర్ సర్,

నమస్కారములు.నేను మాత్రం లేను .మీరు క్షేమంగా ఉన్నారో లేదో తెలియదు .

కనీసం మనస్ఫూర్తిగా నవ్వటం కూడా చేయలేకపోతున్నాను మీతో సహా అ .ందరూ నాకు మీ .ఉన్నారు 'దూరంగా'

.అసలు పారాయణ చేయబుద్ధి కావటం లేదు .మనస్సు తీవ్రంగా చలిస్తుంది .మీద చాలా కోపం వచ్చింది

ఎంతైనా సరే ఇమ్మని C.A. FIRM కి వెళ్ళినా job దొరకలేదు.

మీరు చెప్పినవి ఒక్కటీ జరుగలేదు .

Exam తప్పక పాస్ అవుతనానని అన్నారు

Course చెయ్యమన్నారు మీరు ఇచ్చిన డబ్బులు కూడా వారు తీసుకుని నెల రోజులు గడిచినా .start చెయ్యలేదుసరికదా తిరిగి return చెయ్యమన్నారు ఇప్పుడు మరి ఆ .institution ను ఎలా నమ్మను ?

ఇదంతా నా అని ఎంత కాలం అనుకోవటం 'ఖర్మ'?

అన్నీ మరి సద్గురువుల అనుగ్రహం క ' ముందు నిర్ణయసారమేజరుగుతాయంటే'ూడా అంతేనా ? అలా అయితే స్వప్రయత్నం ఎందుకు? పారాయణలు, పూజలు చేయటం కూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా ?

కేవలం అనుగ్రహం నమ్మకం ఉంటేనే వస్తుందా ? లేకపోతే రాదా? ఏ basis పై నమ్మాలి ?

అంతా ముందు నిర్ణయమైతే అసలు పూజలు ఎందుకు చెయ్యడం ?

కేవలం మంచిగా ఉంటేనే కృప ఉంటుందా? 'పొయ్యేవారినిపోనిచ్చేవారు గురువు ఎలా అవుతారు'?

నాకు మీ మీద భయం, భక్తి లేవు.మీ మనసు బాధ పెట్టినా క్షమించనవసరం లేదు .

నమస్కారములతో ,

నాగేష్ .

***ఈ letter కు శ్రీ సార్ సమాధానం విందామా?***

గొలగమూడి,

18 06-02-

Dear Nagesh!

ఆవేదన పూర్వకమైన నీ లెటర్ అందినది . నీవు ఆవేదనలో అలా వ్రాసావు కాని ఆ ప్రశ్నలకు నీకు సమాధానములు తెలియక కాదు అని నాకు బాగా తెలుసు . నీవు కోరినట్లు నేను టెంకాయ శ్రీ స్వామి వారి ధునికి సమర్పిస్తాను కానీ నీవు వ్రాసిన ప్రార్ధన మాత్రం చెయ్యను . అంత పొడువు ప్రార్ధన ఎపుడూ చేయకుడదు. హిరణ్యకశిపుదు తన తెలివినంత ఉపయోగించి వరమడిగాడు.

మానవులచేత, ఇతర ఆయుధములచేత , భూమిమీద, ఆకాశములోనూ, నీటిలోనూ, పగలు, రాత్రి నాకు చావులేకుండావరమియ్యమన్నాడు. నరుడు జంతువు కాని రూపం , ఆయుధాలు లేకుండా గోళ్ళతోనూ , భూమి ఆకాశము కాకుండా సంధ్యా సమయంలో సంహరింపబడ్డాడు . గనుక **ప్రార్ధన ఎప్పుడూ సాధ్యమైనంత చిన్నదిగా ఉంటే మంచిదంటారు. నాకు శ్రేయస్కరమైనదే చేయి ప్రభూ అని గాని , నా జీవితం మీ చేతిలోకి తీసుకుని నన్ను సంపూర్ణ శరణాగతి చేయించండి అనిగాని , నన్ను మీ సంకల్పానుసారం నిరంతరము నడిపించండి అనిగానీచెయ్యాలంటారు** . నా మట్టి బుర్రకు అర్ధ్యా చేయడం చేతగాదు . సరేనని నమ్మేస్తాను . ఇప్పుడు నీ ప్రశ్నలకన్నింటికీ మొదట సమాధానాలిచ్చి, తర్వాత నేను నా అభిప్రాయాలు వ్రాస్తాను. ఇంత పొడవు లెటరా అని చించి పారవేయ్యవద్దు.

చివర ఒక మాట వ్రాసావు దొరా! "మీకు శక్తి లేకుంటే ఈ ప్రార్ధన చెప్పి ధునిలో కొబ్బరికాయ వేయండి " అని వ్రాసావు. నాకు శక్తి ఉందని నీకు నీవే తలచావా? లేక పిచ్చి వాళ్ళెవరైనా చెప్పారా? నాకు శక్తి ఉందనుకునేవాళ్ళంతా 100% పిచ్చివాళ్ళని నమ్ము.


ఈరోజుకు ఇంతవరకే, మిగిలిన దానిని రేపు వ్రాసే ప్రయత్నం చేస్తాను.

ప్ర 1. అన్నీ ముందు నిర్ణయానుసారమేజరుగుతాయంటే మరి సద్గురువుల అనుగ్రహం కూడా అంతేనా?

ఆన్సర్: **అనుగ్రహం ఎప్పుడూ ఉంటుందట . ముందు నిర్ణయం, వెనుక నిర్ణయం అంటూ లేదు . ఆ అనుగ్రహం మనకు దక్కకుండా మన అహం అనే గొడుగు అడ్డుందంటారు . నీకు ప్రస్తుతం ఉద్యోగం రాలేదని అనుగ్రహమే లేదని అనుకొనడం గొప్ప అజ్ఞానం. మనకెప్పుడు ఏది మంచిదో అది చేస్తారుగానీ మనం కోరినవన్నీ కాదు కదా?**

ప్ర 2. స్వప్రయత్నం ఎందుకు?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆన్సర్: **నీ ప్రయత్నం సఫలమైతే ఆనందంతో గంతులు వేయకు . విఫలమైతే క్రుంగిపోకు. విఫలమైనప్పుడు ఆ విధంగా ఆర్థికంగానూ, శరీరక శ్రమద్వారానూ మన కర్మ క్షాళన అయిందని భావించాలి గానీ క్రుంగిపోవడం విజ్ఞుల లక్షణం కాదు.**

ప్ర 3. పారాయణలు పూజలు చేయడంకూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా?

ఆన్సర్: **అంతా ముందు నిర్ణయమే** - అలా కాకుంటే అందరూ పారాయణలు పూజలు చేయడం లేదు గదా . మన 100 మార్లు చెప్పినా చేయరు . ఉదా: నేనే. 8 నెలలు పాడు చేసాను . ఈ 8 నెలలలో నాకు తెలియకనే పుణ్యం పెరిగి పారాయణ, పూజ చేసాను.

ప్ర 4. కేవలం అనుగ్రహం నమ్మకముంటేనే వస్తుందా? లేకపోతే రాదా? ఏ బేసిస్ మీద నమ్మాలి?

ఆన్సర్: 3. **అనుగ్రహము <--- 2. నమ్మకము <-- 1. పుణ్యము.పుణ్యముంటేనమ్మకమొస్తుంది. అనుగ్రహం కల్గుతుంది. చూచి నమ్మిన వారికంటే చూడక నమ్మినవారు ఘనులు అన్నారు క్రీస్తు** . చూడక నమ్మేవారికి బేసిస్అక్కరలేదు . పుణ్యాన్నిబట్టి సింపెల్ గా నమ్మేస్తారు.

ప్ర 5. అంతా ముందు నిర్ణయమైతే అసలు పూజలు చెయ్యటం ఎందుకు?

ఆన్సర్: **పూజలు చేయడం - మనం కోరినవి పొందేందుకు - అని ఎవరు చెప్పారు? ఏ గ్రంథంలో ఉంది? నీ భావం తప్పు.** నా నమ్మకం -- పూజ అంటే ఏమిటి -- ఎలా చేయాలి? నీవు వ్రాస్తే ఆ తర్వాత నేను వ్రాస్తాను.

**కృప పొందేందుకు అహంకారం అనే గొడుగు తీసేస్తే , కృప అనే జల్లు మనపై వర్షిస్తుంది . సర్వస్యశరణాగతి కోరుచున్నాడు అది చేయాలి . ఏది ఎవరికి ఎప్పుడు ఇవ్వాలో సర్వేశ్వరునకు బాగా తెలుసు . అంతవరకూ నిస్పృహ పడకుండా ఆయనను స్మరిస్తూ ఉండాలేగానీ బాధ పడుతూ ఉన్నా అంతకాలం ఉండాలి .నవ్వుతూ ఉన్నా ఉండాలి . సంతోషంగా ఉంటే పోతుంది గదా?**

ప్ర 6. పొయ్యేవ్వరినిపోనిచ్చేవారు గురువులు ఎలా అవుతారు?


ఆన్సర్: **ఎందుకు కారు? అందరినీ ఒకే విధంగా సృష్టిస్తే పోలేదాఅనినీవనవచ్చు. సృష్టి ఆయన క్రీడ. సృష్టిలో మానవునకు 1. విచక్షణ, 2. స్వేచ్ఛ రెండూ ఇచ్చారు. విచక్షణ లేకుండా స్వేచ్ఛనే ఉపయోగిస్తే కష్టపడుతారు .** విచక్షణతో man must be the master of his senses but not the slave of his mind అంటారు పెద్దలు . విచక్షణ లేకుండా స్వేచ్ఛనే ఉపయోగిస్తే పొయ్యేవాళ్ళనుపోనిస్తారు.

ప్ర 7. నాకు తిరుగులేని నిదర్శనమిచ్చారు . ఇది నిజమే . అదికూడా నేను ఏమాత్రం ప్రార్థన చెయ్యకుండా . వారు ఇప్పుడు ఏమి చేస్తున్నారు? ఎందుకు ఆలస్యం?

ఆన్సర్: **నిద్రపోతున్నాడనుకుందామా? కొలిమిలో పెట్టాక impurities పూర్తిగా పోకుండానే తీసేస్తే మరలా కొలిమిలో వేయాలి. అందుకని చూస్తున్నాడేమో? ఆలస్యం, అజాగ్రత్త ఎంత బాధ తెస్తాయోనీకెలా తెలుస్తాయి?**



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ప్ర 8. టైం రావాలంటే - సర్వ సమర్థతకు అర్థం ఏమిటి?

ఆన్సర్: **సర్వసమర్థత్వం అంటే కర్మ క్షాళన కాకుండానే వెంట వెంటనే మనం కోరినవన్నీ ఇచ్చేస్తుండాలా ? What a wonderful statement.**

ప్ర 9. మీ మాటలు విని పొరపాటు చేశానా? లేక సరిగా అర్థం చేసుకోలేదా? లేక ఆచరించ లేదా?

ఆన్సర్ నేను :suggest చేశాను కానీ వెంటనే నిన్ను చేసే . వెంకటేశ్వరరావును గైడెన్స్ తీసుకోమన్నాను . job వదిలి రమ్మనమని వ్రాసానా . నీ పరిస్థితి ఈ పీరియడ్ లో అలా జరగాలని ఉంది .జరుగుతుంది . చింత పడవద్దు , దిగులు పడవద్దు. హాయిగాటీలో ఆట చూస్తునట్లుజరిగేదంతాచూస్తుండు .వీ..

ప్ర 10 మీకు శక్తి లేకపోతే ., మీ మీద మీకు నమ్మకముంటే నా లోపాలు సర్దుకొనే కొనే శక్తినిమ్మని , బుద్ధినిమ్మని, వివేకం ఇవ్వమని, విశ్వాసం ఇవ్వమని స్వామి ధునిలో ఒక కొబ్బరికాయ వేయండి.

అన్సార్ నాకు శక్తి ఉందని నేను సర్వసమర్దుడనని నీకు నమ్మకం ఎలా కుదిరింది :. ఎవరు చెప్పారు. అంతా మీ భ్రమ. తెలివి తక్కువ . Mis-understanding చేసుకున్నావు . ఎప్పుడూ భగవంతుని నమ్ము . తుచ్ఛమైన నాలాంటి మానవులను నన్నేకాదు . ఎవరిని విశ్వసించవద్దు . **ఇంత పొడవైన ప్రార్థన కాకుండా "నగేష్ కు ఏది మంచిదో అది చేయండి" అని టెంకాయ శ్రీ స్వామి వారికి సమర్పిస్తాను** .ఆ ఆఫీస్ వారు నీకేమైనా రసీదు ఇచ్చారా ? డబ్బులు వారికి ముట్టినట్లు. అలా అయితే S.P ని కలిసి help అడగవచ్చు. ఫోన్ ద్వారా తెలుపు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మీకుండాలని ప్రార్థిస్తూ

మీ

సుబ్బరామయ్య

.06-02-19


**ఈపైలెటర్ లోసార్ సందేశం: "మనప్రయతం కర్మ క్షాళన కొరకే ! ప్రారబ్ధము –కర్మననుసరించిన'ముందు/దైవ నిర్ణయం తో' సర్వం జరుగుతాయి." మన విశేష ప్రయత్నం తో సద్గురు అనుగ్రహం, శరణాగతి సాధ్యం.**

విశేష ప్రయత్నం చెడ్డ లక్షణాలు పోగొట్టుకోవటానికి చేయాలనీ, అదిఎలా సాధ్యం అవుతుందో సార్ ఈ లెటర్ లో వివరిస్తున్నారు.

ఓం

గొలగమూడి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

Dear Sai!

"ఒక్క చెడ్డ లక్షణం మిగిలి ఉన్నా మిగిలిన అన్నింటినీ ప్రజ్వలింప చేస్తుందని , వాటిని తొలగించు కోవటానికి చేసే ప్రయత్నం దానికి అడుగడుగునా ఆయన సహకారం అలా అలా ఇంకా ఉధృతం కావటం ఎందుకు సాధ్యం కావటం లేదు ?" అనివ్రాశావు.

**నిత్యం శరీర వ్యాయామం అవసరం** . అవసరమంటే పహిల్వానులా కసరత్తు వంటిదని తలచకు.. **సూర్య నమస్కారాల వంటివి తప్పనిసరిగా ఉండాలి** . మాస్టారు చేయలేదు అనిచెప్పవద్దు. వారు సాయి వద్ద సమాధి స్థితి పొందక ముందు వ్యాయామం చేసారు. Ph.D. వారికి చక్కగా వివరించే కుశలత లేదు. అవసరం అని మాత్రం గట్టిగా చెప్పగలను. అది అనుభవం నేర్పిన పాఠం.

Job నుండి 6.30 గంటలకు వస్తే తిరిగి 9 గంటల వరకు గుడి , Mess, సరుకులు, ఏదో తిరుగుతూ 2½ గంటలూ పాడు చేసు కోవడమేనా?

**మన కళ్ళ గుండా , చెవుల గుండా , స్పర్శ ద్వారా , శ్వాస ద్వారా ఎంత లౌకికం మనకు చుట్టుకుంటుందో బాగా యోచించు.**నిన్ను నీవు సంఘంలోని ఇతరులతో పోల్చుకుంటే ఇక ఎప్పటికైనా వాళ్ళ లౌకిక స్థాయి నుండి బయట పడలేవు. సరుకులు మనిషి ద్వారా తెప్పించుకుని నీ వంట నీవు తిను. సర్వం సమకూడుతుంది. కొత్త రకం Instrument వచ్చింది. అన్నం , కూర రెండు గిన్నెలలో పెట్టి తగిన నీళ్ళు పోసి స్విచ్ వేసి వదిలేస్తే ఉడకగానే అదే autosystesmప్రకారం ఆరిపోతుంది. మరొక బటన్ on అయి కొద్ది పాటి వేడి ఉండి , మనం ఎప్పుడు తిన్నా వేడిగా ఉంటుంది. రుచులు పాకాలుగా తినడం తగదు **. శరీరానికి శక్తే కానీ, రుచికి తినరాదు. Food విషయం జాగ్రత్త. అప్పుడు మన సాధన ఉధృతం అవుతుంది. Practical గా చేసి చూడు.**


**ఇంద్రియాణాంహిచరతాంయన్మనోను విధీయతే**

**తదస్యహరతిప్రజ్ఞాంవాయుర్నావమివాంబసి**

అన్నారు గీతలో. **ఇంద్రియములలో చరించు మనస్సు యొక్క ప్రజ్ఞ హరించబడును. ఎలాగు ? పడవ యొక్క వేగము గాలి చేత హరింపబడినట్లు.**

మామిడి పండు మానేస్తాను. స్వీటు మానేస్తాను అని లోపల చివుక్కు మంటూ వదలటం కాదు. ఆకలికి మందుగా భగవంతుడు ఇచ్చింది ఆయన ప్రసాదంగా తినాలి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**ఆహారానికి హృదయపూర్వకంగా నమస్కరించి ఎన్నో జీవుల కృషి ఫలితంగా సమకూర్చావు. ఆ జీవులన్నీ తమరే. మరి నీకు ఋణపడకుండాఏమి చేసి ఋణ విముక్తుడనవ్వాలో అలా నడిపించు అనిఏమి తిన్నా తాగినా ప్రార్థిస్తుండు. దిల్ కే బాత్ గా వుండాలిదిమాక్ కే బాత్ గా వుండ రాదు.**

సత్సంగం మన ఉన్నతి కొరకే. ఇతరులను బాగు చేసేందుకు కాదు అనే లోపల ఎరుకతో ఇతరులకు చెప్పడం తప్పు కాదు. ఆయన పంపిన వారికే చెబుతాము.

"వ్యామోహాల వల్ల నిర్దుష్టమైన ఆచరణ లేకుండా పోతుంది ?" అన్నావు.

**ముందు ఆశయం గట్టిగా నిర్ణయించుకోవాలి . లౌకికంగా లక్షలు గడించి అనుభవించడమా! లేక ఆత్మ శాంతి , తృప్తి, ఆనందంగా మనకు కావలసినది అనేది నిర్ణయించుకొని తక్కిన వ్యామోహాలన్ని మన మార్గంలోని ముండ్లకంపలని గుర్తించి దూరంగా తొలగించుకుంటూ జాగ్రత్తగా పోవాలి** . దానినే వివేకము , వైరాగ్యము అన్నారు. **వివేక, వైరాగ్యాలే వ్యామోహాలను నిర్మూలిస్తాయి**. ఇక మార్గమే లేదు. **సాయి కృప చూపినా కాని , వివేక వైరాగ్యాలు లేకుంటే ఆ కృపను నిలుపుకోలేము.అందుకే మాస్టారు నీ జోలికి చిల్లి లేకుండా చూచుకో అన్నారు . అంటే మనలోని బలహీనతలను రూపు మాపుకో అన్నారు.**


"Professor ను motivate చేయడం నా సేవలో భాగం" అనుకోకు. అది నిష్కామ కర్మ – సాయినే మన చేత అలా చేయిస్తున్నాడు అనుకో. ఎప్పుడూ ఫలితం ఆశించకూడదు. బాబా ఇష్టం ఉంటే త్వరగా అవుతుంది. లేకుంటే మనం ఎంత ప్రయత్నించినా కాదు. **ప్రయత్నం – తీవ్ర ప్రయత్నం మాత్రమే మన ప్రధమ కర్తవ్యం అని సాగుతూ ఉండు.**

ఉదయప్రార్థన పొడుగు చేయవద్దు. శ్రీ మాస్టారు వ్రాసిన ప్రార్థన majority of people కొరకు. గట్టి పట్టుతో సాగే వారికి ఒకే ఒక్క మాట చాలు. "**నిస్సహాయుడనై నీ పాదముల నాశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే ప్రభూ. మాయ నా దరి చేరకుండా మీరే చేయాలి. మా బహిరంతరములయందున్న మిమ్ములను అనుక్షణం గుర్తించుచూ మీ ఆజ్ఞలను తు ||చ|| తప్పకుండా పాటించేటట్లు నాకు శక్తి ప్రసాదించు ప్రభూ** " అని క్లుప్తంగా చెప్పుకో. హృదయపూర్వకంగా చెప్పు. **ఆ ప్రార్థనలో నీ సాధనలో వచ్చే ఇబ్బందులు,doubtలు అన్నీ వారికి విన్నవించుకో. అది living ప్రార్థన.** అంతే కానీ ఉదయ ప్రార్థన అంతా stereo type లో చెప్పుకున్నందుకు లాభం ఏమిటి ?Paracetamol, Paracetamolఅని ఎన్ని మార్లు అనుకున్నా జ్వరం తగ్గదు కదా!

జీవితలక్ష్యం ఏర్పరచుకోవటంలో పూర్వ జన్మ సాధన , ఈ జన్మలో పూర్వం చేసిన సాధన బాగా పని చేస్తాయి. సాయి సర్వ సమర్ధుడు – ఇది తిరుగులేని సత్యం – మనం ఒక్క అడుగు వేస్తే వారు పది అడుగులు మనవైపు వేస్తారు. ఒక్క అడుగు వేసే హక్కు మన కిచ్చారు. మనం ఎటు అడుగు వేస్తే అటు తాను 10 అడుగులు వేస్తారు. జీవిత లక్ష్యం ఎంచుకునే స్వేచ్ఛ మనకే ఇచ్చారు. **జీవిత లక్ష్యం సాధించేందుకు మన జీవిత విధానం సరి అయినదిగా ఉండాలి.**



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**ఆధ్యాత్మికత,ఆత్మానందం, తృప్తి, శాంతి అనేవి కావాలంటే మొదట మనం బానిసలుగా ఉండకూడదు.** 50 వేల రూపాయలు నెలకు జీతం. రాత్రి పగలు విద్యుక్త ధర్మ నిర్వహణలో తలమునకలు అవ్వటం. ఇలాంటి జీవితానికి డబ్బు ముఖ్యం, మన స్వేచ్ఛ అమ్ముకున్నాడు అన్నమాట. అందుకే మాస్టారు కలెక్టర్ పని బంగారు సంకెళ్ళు అని బడి పంతులు అయ్యారు. వచ్చిన ఉద్యోగం వదిలేశారు. మన టైం మన సాధనకు ఉండాలి. మన మీద పెత్తనం చలాయించేవారు ఉండకూడదు. **అన్నానికి చేయి చాచకుండా ఉద్యోగం** మాత్రమే కాని మన Research తోనే ప్రజా క్షేమం ఉంది అనుకోకూడదు. ఈ Research లు అన్ని లేనప్పుడు ప్రజలు సుఖ శాంతులతోలేరా ?? Research లు చేసి కొత్త కొత్తవి కనుక్కొని కొత్త జబ్బులు వచ్చాయి.

**అసలు జీవిత ధ్యేయం – జీవిత లక్ష్యం ఏమిగా ఉండాలంటావు ?**

**నాకు తెలిసినంత వరకు మనలను ఈ విధంగా పుట్టించి పెంచి పోషించిన భగవంతుడు మన నుండి కోరేది ఏమిటి ? మన కాలము, మనస్సు మాత్రమే!**

మనస్సులో ఆలోచనలు రాకుండా సాధన చేసేందుకే కాలం ఇస్తున్నాము. ఈ సాధనకే మన లక్ష్యం పరిమితమై ఉండాలి. ఈ లక్ష్యం దృష్టిలో పెట్టుకొని job చూసుకోవాలి. Job చేస్తూ వ్యామోహాలకు గురి అయితే నిచ్చెన మీద నుండి క్రింద పడ్డట్లే! ఎవరో బాటకావుబచ్చా మారుతి కార్లలో తిరుగుతూ చాలా turn up చేస్తున్నట్లు కనపడితే అది మంచిదనుకోవటం వ్యామోహము.

ఒక కోనేటిలో ఒక రాయి వేస్తే దాని నుండి పుట్టిన అలలు కోనేరంత వ్యాపించినట్లు మనం ఒక చోట కూర్చొని ధ్యానం చేస్తే దాని ప్రభావం విశ్వమంతా ఉంటుంది అంటారు మాస్టారు. T.V.మెకానిజాలు వివరించగల మీకు నేను ఏమి చెప్పగలను?

**ఆయన సర్వ సమర్థుడు – సర్వ ప్రేరణాధికారి.**

**మనం ఒక్క అడుగు వేయడంలోనే మన ధర్మం ఉంది. ఆ తర్వాత వారు మనలను నడిపిస్తారు.** ఆ ఒక్క అడుగు బాబా కోరినట్లు వేస్తామా! లేక MAJORITY OF MASS వేసినట్లు వేస్తామా అనేది COUNT అవుతుంది.

జీవితధ్యేయంఏర్పరచుకొనడంలో అహంకారంతో కూడిన కర్తృత్వం ఉ 0టుందని తలచకూడదు. "బాబానే మనకు సరైన లక్ష్యం (ధ్యేయం) ఏర్పరచమని హృదయ పూర్వక ప్రార్థన" చేస్తే సరి.

బాహ్య పరిస్థితులను మనం మలచుకోవడం ఏమిటి ? నేను sub inspector పనిలో చేరి బాహ్య పరిస్థితులను ఏమి మలుస్తాను? Nature of job selection లో చూచుకో. **నా మనస్సు , కాలము నీకు సమర్పి 0చేటట్లు చేయమని బాబాను ప్రార్థిస్తే అన్నీ ఆయనే చూస్తారు.**

డబ్బు నిల్వచేయడమనేది సాధకుని స్థితి ఏ మెట్టులో ఉంది అనే దాన్ని బట్టి ఉంటుంది. లౌకికులకు ఒక సూత్ర ం, గృహస్థులకు ఒక సూత్ర ం, సన్యాసులకు ఒక సూత్రం. మను ధర్మశాస్త్రం సంపాదించి చదువు. బాబా మీద ఉండే విశ్వాసాన్ని బట్టి ఎంత దాచి పెట్టాలి అనేది ఉంటుంది. బాబానే చెపుతారు కదా ? నా లాంటి వారి సలహా ఎందుకు ? సర్వజ్ఞులైన సాయిని, మాస్టారిని అడగాలి.

**సదోపవాసం చేస్తున్నందుకు చాలా సంతోషం.**

శ్రీ సత్యసాయి గారిని గురించి నీ భావన correct గానే ఉంది. శ్రీ మాస్టారు కూడా అలానే చెప్పేవారు. "నేను సాయిని అనే మాట ఒక్కటి తప్పితే మిగిలిన అన్నింటిలోను వారు మనకు మార్గదర్శకులు" అనేవారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో ,

మీ పె. సుబ్బరామయ్య.

ఇక్కడ మిలిటరీ స్వామి స్వర్గస్థులయ్యారు. సాయినాధుని భక్తులలో మహల్సాపతి , శ్రీ వెంకయ్య స్వామి వారి భక్తులలో పోలిరెడ్డి గారు దేహత్యాగం చేసినట్లు చేశారు. మార్చి 24వ తేది మద్రాసులో తన సొంత రూమ్ లో పదిమంది మిత్రుల ఎదుట వారు ధ్యానం చేస్తూ శరీరం వదిలారు. శ్రీ స్వామివారి కోసం వారు గొలగమూడిలో ఉ ండేవారు. Latrine, బాత్‌రూం లేదు. ఇంటి గోడలు 4 అడుగులు ఎత్తు. **ఈ కష్టాలన్నీ సంతోషంగా భరించాడు గనుకనే వారికి ఉత్తమంగా శరీరం త్యజించే భాగ్యం కలిగింది.**

పె. సుబ్బరామయ్య.

********* **సద్గురు దేవా శరణం శరణం** *********

**ధర్మాచరణకుమితాహారం చేయటం, దైవ కృపకు అసూయాది దుర్గుణాల నుండి బయట పడుటం: వానికి తీవ్ర ప్రయత్నం అవసరము అని తెలుపుతున్నారు.**


DearRavi,

నీ పేరు G.V.R.M.S.Subrahmanyamఅయితే రవి అని ఎందుకు పిలుస్తున్నారు ? కవరు పై అడ్రసు చూచి ఎవరు క్రొత్తవారనుకున్నాను.

శ్రీ స్వామి వారి చరిత్రలో what do you mean by negligence of duty? అని శ్రీ స్వామివారు ఒకరిని మందలిస్తారు. అది మనందరికీ మందలింపే. **మన duty చదువు. దానిని పాడు చేసేవే ఈ చాపల్యాలు.విద్యార్థి లక్షణాలు మరలా గుర్తు తెచ్చుకో.**

**మితాహారం;జీర్ణవస్త్రం; కాకదృష్టి; బకధ్యానం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**మితాహారమంటే భగవద్గీతలో యుక్తాహారవిహారస్య అన్నారు. బిసికెట్లు , టీలు ఎలాగంటే అలా తిని , త్రాగితే ఇంద్రియములలో చరించిన వాళ్ళమయి మన బుద్ధి హరించబడుతుంది. బుద్ధి హరించాక మనం మన duty (చదువు) neglect చేస్తాము. చదివినట్లే ఉంటాము. చదువుతాము. కానీ నిష్ప్రయోజనమై పోయి నూటికి నూరు మార్కుల నుండి 40 మార్కులకు దిగజారుతాము.** ఎవరికి వారే బుద్ధి తెచ్చుకుని ఇంద్రియ నిగ్రహము , చాపల్యములు చంపుకోవడము చేయాలి గాని శ్రీ స్వామివారు ఏమి చేస్తారు. ఏమీ చేయరు. **నరసమ్మ, వక్కమ్మ, రోసిరెడ్డికి చేశారే అంటే వారి త్యాగము, పట్టుదల వైరాగ్యము మనకున్నాయా ? వారిది ఎన్నో జన్మలసాధనో గదా.మనం కూడా ఈ జన్మలో వైరాగ్యము,చపల్యములునిగ్రహించుట మొ || సుగుణములు అలవరచుకోకుంటే ఏ భగవంతుడు మనలను రక్షించరు .** వక్కమ్మ,నరసమ్మల వంటి త్యాగముందా మనకు?

ఇతరుల గొప్పకు సంతోషించాలి. మనకు అది లేదే మనకు అని బాధపడకూడదు. **అసూయాది దుర్గుణాల నుండి విడిబడే తీవ్ర ప్రయత్నం చేయాలి. అలాంటి భావాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. Each is great in its own place అన్నారు. భగవంతుడు మనలను ఏ విధంగా ఉంచితే అలా సంతోషంగా మన డ్యూటీ అంతా వారి సేవేనని ఆత్మ పూర్వకంగా విశ్వసిస్తే అలా చేస్తే అన్నీ వారే చూచుకుంటారు.ప్రెసిడెంట్ of ఇండియా – పాకీ పనివాడు ఇద్దరూ ఒక్కటే.**

********* **సద్గురు దేవా శరణం శరణం** *********

**"మాష్టారి అడుగు జాడలలో నడిచేందుకు తీవ్ర ప్రయత్నం చేయాలి అనీతీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు ఆంగీకరిచరు"** అని సార్ హెచ్చరిక.

గొలగమూడి,

27-8-05

పూజ్య గురు బంధువులైన లక్ష్మక్కగారికి చి ||సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె .సు. వ్రాయడం. **శ్రీ స్వామివారి అడుగుజాడలలో గానీ శ్రీ మాస్టారి అడుగుజాడలలో కానీ శ్రీ సాయీశుని మార్గములో మనం సంపూర్ణంగా నడవలేకపోయినా ఫరవాలేదు . నడిచేందుకు తీవ్ర ప్రయత్నమైనను చేయాలి . తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు ఆంగీకరిచరు .** వారేమిమనలను మితిమీరిన కష్టం చేయమనడం లేదు . మనస్సంతా వారి కర్పించమనడమూ లేదు . **ప్రతి నిత్యము కొంతకాలం వదలకుండా నామం చేయమనుచున్నారు . అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు .** ఈ విషయంలో 2సం|| క్రిందటి నా భావనకు నేడు నా భావనకు చాలా భేదముంది . నేను శారీరక బలములో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది . **మంచినీళ్ళు త్రాగుతుంటే పంచ భూతాత్మస్వరూపాయనమః అనే మాట రోజులో ఎన్నిమార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో గదా!** మందిరం వాళ్ళు పూజ చేయవద్దు అంటే ఇంతకు ముందు వాదనకు దిగేవాణ్ని. కానీ నేడు అంతయూ మన మేలునకే. **శ్రీ స్వామి సర్వ సమర్థులు గనుక ఇది నా మంచికే అనే భావన చెదరకుండా ఉంది .** ఇది నాకే విచిత్రంగా ఉంది. ఇది ప్రతి

ఒక్కరికీ వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడుతానని సాయికి వారి గురువు చెప్పినా సాయికి కష్టాలు తప్పాయా. కుస్తీలో ఓడిపోయి ఊరి వెలుపల ఉన్నాడు . అందరూ తెచ్చుకునే నీటి తొట్టిలో తన డబ్బాను ముంచ నివ్వలేదు. అంతటి మహనీయునే చంపాలని కర్ర ఎత్తాడు . వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో . ఆ పూటకు బియ్యం లేవు . ఇంటి బాడుగ కట్టగలడా . భార్య వైద్యానికెట్లా ? వచ్చే అతిధులనేమి చేయాలి . కులభ్రష్టుడని వెలివేయడం, తన సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం . వారికే తప్పనివి మనకు తప్పవు గదా ? **అంతయూ మన మంచికే.**

**పే.సుబ్బరామయ్య.**

********* **సద్గురు దేవా శరణం శరణం** *******

"**గురు సేవ,శరణాగతి:తీవ్ర ప్రయత్నం వల్లనే సాధ్యం** "సార్ లెటర్ ద్వారా వివరణ.


గొలగమూడి

02-08-05

DearSai,

నిన్న శరణాగతిని గూర్చి శ్రీరమణమహర్షి గారి వాక్యం వ్రాసాను ఇందులో శ్రీమాధవదాసుగారి ఆచరణ . ఎంతగొప్పగా ఉందో గమనించాలి . శ్రీమాధవదాసు గారు మరియు వారి గురువుగారు యమునానదీతీరానఘోరారణ్యములో పోతున్నారు . గురువుగారు నడవలేనప్పుడుశ్రీమాధవదాసుగారు వారిని తన భుజాన ఎత్తుకుని నడిచిపోతున్నాడు. ఒక చోట గురువుగారు తనకు దాహం అధికంగా ఉన్నదనియు తనను ఒక చెట్టు నీడన దించి తాగేందుకు నీరు తెమ్మని మాధవదాసును అడుగుతాడు . అప్పుడు మాధవదాసుగారి స్థానంలో నేను ఉంటే - ఓ గురువుగారు ఈ ఘోరారణ్యములో నీరు ఎక్కడుందో తెలియదు . నా కాళ్లకు చెప్పులు లేవు . కనుక దయచేసి కొంతసేపు ఓపిక పట్టండి. ప్రక్క గ్రామానికి చేరి తాగుదాము. నా పైన ఎక్కండి మోసుకుపోతాను ,అని సలహా ఇచ్చే వాడిని. కానీ మాధవదాసు గురువుగారి మాటకు ఎదురుచెప్పని ఉత్తమ శిష్యుడు . వెంటనే చెంబు తీసుకుని నీటికొరకు ఆ ఘోరారణ్యములో వెతుకుతూ వెళుతాడు . నీటి కొరకు వెతికి వెతికివేసారి దారి తప్పి చాలా తీవ్రంగా బాధపడుతున్నాడు. అలాంటప్పుడు తన గురువు గారు హంసరూపములోఆకాశమున వచ్చి మాదవదాసుకు ఎండ తగలకుండా గొడుగువలె ఆ హంసలు నీడనిచ్చి నీరు చూపుతాయి . హంసలు మనుష్యభాషను అర్ధం చేసుకుని మనుష్యభాషలోమాట్లాడుతాయి. **ఇదంతా మాధవదాసు గురువు మాటకు ఎదురు చెప్పకుండా నీటికొరకు ప్రయత్నము కాదు తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేసినందున జరిగింది. అలాంటి ప్రయత్నమే చేయకుంటే కథ అడ్డం తిరిగి ఉండేదే.**ఈ కథను చదివి వినిపించు కోవడం ద్వారా శ్రీవెంకయ్యస్వామి వారు మనకు శిష్యుడంటే ఎలా ప్రవర్తించాలా అనేదాన్ని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

బోధిస్తున్నారు. ఈ బోధను జన్మ సంస్కారముగలరోశిరెడ్డి ఆచరించి చూపారు . తనకు కళ్ళు కనపడని చివరి దశలోకూడా ఆహారం తీసుకోనందున బలహీనంగా చాలా బలహీనంగా ఉండే దశలో కూడా శ్రీస్వామివారి ఆజ్ఞమేరకు నిత్యం బిక్ష చేయడమనే కార్యం నెరవేర్చాలని తీవ్ర ప్రయత్నం చేశాడు . గనుకనేభిక్షాటయానికి స్వల్పంగా చూపువచ్చికొండంతబలంవచ్చేది. దీక్షనుంచి ఆశ్రమం చేరగానే చూపుపోయిబలంపోయి పడుకునేవాడు . అదే గురుమహిమ. **కనుక గురువుగారి ఆజ్ఞను పాటించి తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేయడమే మన కర్తవ్యం . మిగిలినదంతా వారి దయ.**శ్రీస్వామివారి కృప సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ,

మీ

పె. సుబ్బరామయ్య.

********* **సద్గురు దేవా శరణం శరణం** *********

శరణాగతి కి, తీవ్ర ప్రయత్నానికి సార్ సూచనలు :

**అన్ని వేళలా దైవం మీదనే ఆధారపడాలి . దైవం మీద సంపూర్ణంగా ఆధారపడి మన ప్రయత్నం మనం చేయాలి .ఫలితం అనుకూలమైతే పొంగక ప్రతికూలమైతే క్రుంగక ప్రయత్నించవలసిన మన కర్మ నివారణ అయిందని తలచి సంతోషంగా సాగాలి.**

**విద్యుక్త ధర్మం అంటే ఎవరికీ ఏ పని భగవంతుడు ఇచ్చాడో అది సక్రమంగా శక్తినంతా వినియోగించి చేయడం.**

పట్టుదల, విశ్వాసము, ఓర్పు ఒకేసారి రావు .**నిత్యం నిద్రకుపక్రమించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమ మందలి తప్పు, ఒప్పులను సమీక్షించు కోవాలి నిముషాలు మనసులో విధిగా గుర్తు తెచ్చుకుని మనం తప్ 5 ఒక .పు చేసిన చోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాధునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది**. ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలు గదా ! ఇప్పటి మన ప్రయత్నం ఎంత గట్టిగా ఉంటే అంత బాగా ఆయా దుర్గుణాలు పోయి సద్గుణాలు అలవడుతాయి ” .వాచా శూరత్వం కాదు , కార్య శూరత్వం చూపు . అనిపూజ్యపాదులు మాస్టారు గారు నన్ననేవారు “**భగవంతునికి ఇచ్చిన కాలం మన సొంత పనులకు వాడుకోకుండా ముందుకు సాగండి.**

నమస్తే,

పెసుబ్బరామయ్య.

**మనం చేయవలసిన ప్రయత్నం దిశ ఎటోఏమిటోసార్ ,అనుభవపుర్వక సందేశం:**

గొలగమూడి,

22-7-2005

Dear Sai!

నిన్నటి లెటర్లో శ్రీ స్వామివారు నా ఇల్లు కట్టించిన విషయం వ్రాశాను . **అప్పుడు నేను యమతిండి తింటూ ఇద్దరు మనుషుల పని చేస్తున్నాను . కామాంధుడినై కన్ను కాననిరోజులవి . ఒక్క సారైనా నా ఇల్లు కట్టే పనిలో సహాయము చేయమని నేను స్వామిని ప్రార్థించి ఎరగను . అంతా చేయ వలసిందిమనమే గదా ! వారేమి చేస్తారనే అహంకారము తలకెక్కిన రోజులు అవి . ఎసరు పెట్టి మనం మంట చేస్తే వంట అవుతుందనే పెధవ వేదాంతం** .బియ్యపుగింజ తయారుచేయటం మనకు చేత కాదనే విషయమే స్ఫురించని కామాందపురోజులవి.శ్రీ సాయిమాస్టర్ నిలయం ఉండేచోట శంకుస్థాపన గుంట కొంత త్రవ్విపూడిపించారు. నా ప్రార్ధన లేకనే వాస్తు ప్లాన్ గీసి ఇచ్చారు. నా ప్రార్ధన లేకనే మా మామ పునాదులకు డబ్బు ఇస్తాను అని బలవంతం చేసాడు .నా ప్రార్ధన లేకనేపరంధామయ్యబేలుదారిగా వచ్చాడు .నా ప్రార్ధన లేకనే బిల్డింగ్ అంతా ఒకే ఒక బండ పడి పునాదులు కట్టే పని ఖర్చు లేకుండా పోయింది . **మన ప్రార్ధన లేకుండానే సర్వంజ రిగిపోతుంది. అది ఆ సద్గురుమూర్తి కృప . ఇంత జరిగినా ఇలాంటివి ఒకటి రెండు కాదు వందల అనుభవాలు జరిగినా ఈ మలిన మనసు నేటికైనా కుదురుగా ఉండమన్న చోట ఉంటుందా . అటు భవిష్యత్తునో లేక గతాన్నో యోచిస్తోంది. ఏమో దీన్ని ఆ సద్గురుమూర్తి ఎప్పుడు హతమార్చి కూర్చోబెడతాడో తెలియదు . తప్పక కూర్చోపెడతాడు. ఈలోగా ఇంద్రియలోలత్వం, ఆశ, సోమరితనం, జిహ్వాచాపల్యం, పరదూషణ, స్త్రీలోలత్వం అను నాలోని దొంగలను కనిపెట్టి తరిమే ప్రయత్నం చేయాలి .** సిన్సియర్ ప్రయత్నం **చేయాలి. శ్రద్ధ కాదు కేవల శ్రద్ధ అవసరమంటారు శ్రీమాస్టారుగారు . శక్తినంతా వినియోగించి కృషి చేయమంటారు సాయి . లేకుంటే మానవ జన్మ పిడకలు ఏరుకునేందుకేనంటారు . అలాంటి దౌర్భాగ్యస్థితి కాకుండా వారిచ్చిన పనిచేసే ప్రయత్నం సిన్సియర్ గా చేసి తరిద్దాం.** అక్క గారికి నమస్కారములు.


శ్రీ స్వామివారి కృపా సదా మీకు ఉండాలని ప్రార్ధన.

పెసల సుబ్బరామయ్య

********* **సద్గురు దేవా శరణం శరణం** *********



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## ప్రారబ్ధం– దైవ నిర్ణయం పట్ల అవగాహనతో ఆ ప్రయత్నం లో ఎలా నెలకొనాలో సార్ సందేశం:

**నిరంతరం మన ధ్యేయం మనకు గుర్తుండాలి అందుకు మనస్సును నిగ్రహించడం– దుఃఖ రాహిత్యం – ధ్యేయం ఏమిటి.**


మన ప్రస్తుత ప్రయత్నంతో ఏమీ మనం పొందే ది లేదన .**అవసరం**ి, మనకు ఏమేమి రావాలో ఏమేమి అనుభవం కావాలో ముందే మన ప్రారబ్ధానుసారం నిర్ణయించ బడి వున్నాయనని ధృఢంగా విశ్వసించాలి మనం .

శ్రీ .ప్రయత్నించకుండా కూర్చొన్నా ఆ టైం వచ్చినప్పుడు మన ప్రారబ్ధమే ఆ పని ఆ క్షణంలో చేయించి తీరుతుంది స్వామి వారి చరిత్ర, సాయి చరిత్ర, మాస్టారు గారి వాక్కులు, వేద వ్యాసు గారి అనుభవమూ .(ఇదే)

ఇష్టము అయిష్టము, రాగము ద్వేషముల ద్వారా మనకు క్రొత్త బంధాలు తగులుకోకుండా జాగ్రత్త వహిస్తూ , ఏ విషయంలో నైనా శాంతంగా చెప్పవలసినది చెప్పటం. వినకుంటే వారి ఖర్మకు వారిని వదలడం. మనం మంచాన పడితే వాళ్ళు చూడరేమోననే భయం ఉంటుంది , ఒక మూల హృదయంలో. మన ప్రారబ్ధం కొద్ది ఎవరి ద్వారా ఏమిపొందాలో అది తప్పక అనుభవమయి తీరుతుంది. మనం భయపడి మన మార్గం వీడనక్కరలేదు. సత్యాన్ని నిరంతరం గుర్తుంచుకోవాలి. వివేక విచారాలతో రాగద్వేషాలు నిర్మూలించు కోవడం తప్ప కోపాన్ని జయించి లొ ంగదీసు కోవడం వీలే కాదు. (వివేక విచారాలతో) రాగ ద్వేషాలు కోపం అంత మేరకు అదుపులోకి రావడం పరమ సత్యం.

పె.**సుబ్బరామయ్య.**

*********** సద్గురు దేవా శరణం శరణం ***********


    

శ్రీ షిర్డీ సాయిబాబా | శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి

ఓం


గొలగమూడి
28.5.99

పూజ్యులు బంధువు శ్రీ [illegible] గారికి
వె. సుబ్బరామయ్య నమస్కరించి వ్రాయునది. [illegible]
[illegible]
[illegible] మీరు చాలా [illegible]
[illegible] ప్రొఫెసర్ గారు వ్రాశారు.
[illegible] మనం శాస్త్రీయంగా
[illegible] ఎప్పుడూ [illegible]
[illegible] బంధాలు, [illegible]
జన్మ జన్మలకు మనలో చూసేవారు శ్రీ సాయి [illegible].
మనం [illegible] "[illegible]"
[illegible] మన మాటగా ఉండాలి.
మా నాన్నగారి తరువాత [illegible]
గారు [illegible] నాన్న
గారు చెప్పారు. [illegible] బాగా [illegible]
[illegible] నాకు తెలియదు. నాకు మాత్రం [illegible]
[illegible]
వస్తుంది. "[illegible]"
7 సం॥ [illegible] బాబా
"[illegible]" అన్న మాట [illegible]
[illegible]
మనసులో ఏ బాధ లేకుండా భగవంతుడు
ఎలా ఉంచితే అలా ఉండటంలో ఎంతో గొప్ప సంతోషం
ఉంది. దాన్ని పొందటమే తపస్సాధన.
ఇంతకీ ఆధ్యాత్మికమైన మార్గము
[illegible]! [illegible] ఏమని [illegible]?
[illegible]








శ్రీ షిర్డీ సాయిబాబా | శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి - శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యండ్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ చాంబల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నచ్చు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. సాధనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర